వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
సోమవారం 7, ఆగష్టు , 2023 16 పేజీలు

# జలం తగ్గినా తగ్గని జనం



16లో..

# ములుగు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం



2 లో..

ఇద్దరు యువకులు మృతి ఒకరి పరిస్థితి విషమం



**ములుగు, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో ఆదివారం తెల్లవారు జామున పస్రా నుండి ములుగు వైపు మరో లారీని ఓవర్ టేక్ చేస్తూ అజాగ్రత్తగా అతి వేగంగా వచ్చిన ఇసుక లారీ బైక్‌ను ఢీ కొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ సంఘటనలో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడగా ఇద్దరు యువకులు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ విషాదకర సంఘటన ములుగు మండలం జంగాలపల్లి సమీపంలో జరిగింది.

# నింగికెగిసిన విప్లవ శిఖరం



16లో..

- ఆగిన ప్రజా యుద్ధ నౌక ఊపిరి
- గద్దర్ హఠాన్మరణంతో గొల్లుమన్న ఓరుగల్లు
- ఓరుగల్లు ఉమ్మడి జిల్లాల్లో విషాద ఛాయలు
- ఓరుగల్లు విప్లవోద్యమంలో గద్దర్‌ది చెరగని ముద్ర

# క్రషర్ పేలుళ్లపై రైతుల ఆందోళన



8లో..

రాస్తారోకో చేసిన గాజులగట్టు వాసులు

**గూడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త**

మండలంలోని పానుగోడు శివారు బోడగుట్ట వద్ద నిర్వహిస్తున్న స్టోన్ క్రషర్‌లో కొనసాగుతున్న పేలుళ్లపై గాజులగట్టు గ్రామానికి చెందిన రైతులు, యువకులు, మహిళలు ఆదివారం ఆందోళనకు దిగారు. గుట్టను పగలగొట్టేందుకు చేపడుతున్న బ్లాస్టింగ్‌ల వల్ల రాళ్లు ఎగిరి వచ్చి పంట పొలాల్లో, రోడ్డుపై పడుతున్నాయని, పేలుళ్ల ధాటికి గ్రామాల్లో ఇళ్లు అదిరి గోడలు బీటలు వారుతున్నాయని వారు ఈ సందర్భంగా ఆరోపిస్తూ క్రషర్ గేటు వద్ద బైఠాయించి ఆందోళనకు దిగారు.

# అధికారుల పనితీరుపై సభ్యుల అసహనం



16లో..

**ప్రభాతవార్త, బచ్చన్నపేట:**

మండల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టడంలో అధికారులు పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నారని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ఆరోపించారు.

# మోరంచపల్లి గ్రామంలో వరదముంపు బాధితుల రాస్తారోకో

ఐదు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

16లో..



# భూపాల్‌నాయక్‌ను అడ్డుకున్న యువత



8లో..

**చిన్నగూడూరు, ప్రభాతవార్త**

మండలకేంద్రంలో రౌండ్‌టేబుల్ సమావేశానికి వచ్చిన భూపాల్‌నాయక్‌కు చేదు అనుభవం ఎదురైంది. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా నాయకుడు బోడ రమేష్‌నాయక్ మాట్లాడుతూ..

## ములుగు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)



పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడం జిల్లా గుండాల మండలం రోల్లగడ్డ తండా గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు బైక్ పై హైదరాబాద్ నుండి ములుగు మీదుగా స్వగ్రామానికి రాయల్ ఇన్‌ఫీల్డ్ బైక్‌పై శనివారం రాత్రి 11 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి వెళ్తున్నారు. ఈ క్రమంలో జంగాలపల్లి సమీపానికి రాగానే తెల్లవారు జామున 3 గంటల సమయంలో వీరి బైక్‌ను ఇసుక లారీ టిఎస్ 07 యుజి 0239 నెంబర్ గల లారీ ముందు ఉన్న లారీ ని ఓవర్ టేక్ చేసుకుంటూ అజాగ్రత్తగా, అతివేగంగా నడుపడం వలన ఢీకొట్టింది. గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురిని 108 ములుగు ప్రభుత్వాసుపత్రికి తరలించగా భూక్య రాంబాబు చికిత్స పొందుతూ మృతి చెందాడు. మిగతా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా డాక్టర్ల సలహా మేరకు వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ పవన్ కళ్యాణ్ మృతి చెందాడు. నితిన్ కుమార్ ఎంజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుల సోదరుడు గుగులోతు బాలాజీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ప్రమాదానికి కారణమైన ఇసుక లారీ రంగారెడ్డి జిల్లాకు చెందగా డ్రైవర్ మద్దెల పాండుగా గుర్తించినట్లు తెలిసింది.

## వరద బాధితులకు అండగా నిలిచిన ములుగు పోలీస్

### మెగా వైద్యశిబిరంతోపాటు ఇంటి సామాగ్రి అందజేత

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:** ములుగు జిల్లాలోని ఏటూరు నగరం మండలం నందు గల గిరిజన భవన్‌లో వరదల వలన నష్టపోయిన పలు గ్రామాల ప్రజలకు చేయూత, భారీ వర్షాలకు సర్వం కోల్పోయి నిలువ నీడ లేకుండా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు యూత్ ఫర్ యాంటీ కరప్షన్, హైదరాబాద్‌కు చెందిన వీ ఫర్ ఉమెన్ సంస్థ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వారికి మెడిసిన్ అందజేశారు. సుమారుగా 350 మంది ప్రజలకు కనీస అవసరలైన సబ్బులు, బకెట్స్, బట్టలు, ప్లేట్స్, బల్బ్స్,కిరణా పంపిణీ చేశారు. సర్వస్వం కోల్పోయిన కుటుంబాలకు ఇంటి సామాగ్రితో పాటు దస్తులు అందజేశారు. అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ.. భారీ వర్షాలకు ఏ ఒక్క వస్తువు మిగలకుండా అన్ని వస్తువులు కోల్పోయిన కుటుంబాలకు హైదరాబాద్ నుంచి యూత్ ఫర్ యాంటీ కరప్షన్, వీ ఫర్ ఉమెన్ సంస్థలు వచ్చి సహాయం చేయడం ఆనందించదగ్గ విషయమన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన వారిని మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమానికి దొడ్ల, కొండాయి, మల్యాల, ఎలిశెట్టిపల్లి, చెలపాక, కొమురం భీమ్ నగర్, దొడ్ల కొత్తూరు, గంటల కుంట, గుర్రాల బావి, అల్లం వారి ఘనపూర్, గుండెన్గావాయి, చింతల మోర్చా నుండి ప్రజలు తరలి రాగ వీరందరికీ ఉచితంగా వైద్య సదుపాయాలు అందించి టెస్ట్‌లు నిర్వహించి, మందులు పంపిణీ చేయగా, ఏటూర్‌నాగారం పోలీస్ వారి ఆధ్వర్యంలో పులిహోర ప్యాకెట్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్, యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి, వీ ఫర్ ఉమెన్ ఫౌంధర్ డాక్టర్ ప్రతిభాలక్ష్మి, ఏటూరునాగారం సిఐ మండల రాజు, ఎస్ఐ గుర్రం కృష్ణప్రసాద్, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ మదన్ మోహన్, యూత్ ఫర్ యాంటీ కరప్షన్ మీడియా కార్యదర్శి జయరాం, ములుగు జిల్లా అధ్యక్షుడు పంబిటి శ్రీధర్‌రావు, సభ్యులు అభిరాం, అశ్విని, కొక్కుల ప్రశాంత్, ఎస్‌కే.ముస్తఫా, సుకుమార్, బ్రహ్మచారి, నాగరాజు, రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కొంత సామాగ్రికి ఇంటర్నేషనల్ ఛాంబర్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజయ్‌కుమార్ అగర్వాల్, జెమ్ ఓపెన్ క్యాబ్ సీఈఓ పి.వినోద్‌కుమార్ సహకారం అందించారు.





## వరద బాధితులకు నిత్యవసరాలు పంపిణీ



**గోవిందరావుపేట ప్రభాతవార్త**

గోవిందరావుపేట మండలంలోని ప్రాజెక్టు నగర్ గ్రామంలో వరద బాధితులకు ఆదివారం పలువురు మహిళా సమాఖ్య సిసిలు, సీఏఓలు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. వరద బాధితులు అయినటువంటి ప్రజలకు ఆహారం కు సంభందించిన ఇంటి అవసరం నిమిత్తం నిత్యవసర వస్తువులు మరియు కొన్ని బట్టలు ప్రాజెక్టునగర్ గ్రామంలో పంచారు. ములుగు అబ్బాపూర్ నుండి సిసి జోహార్ మరియు వివోఏలు కలిసి ఇట్టి ఆర్ధిక సహాయం చేయడం జరిగింది. ఇటీవల వరదల వల్ల దెబ్బ తిన్న ప్రాజెక్ట్ నగర్ గ్రామంలోని వరద భాదితులకు ఆదివారం పలువురు మహిళా సమాఖ్య సిసిలు, సీఏఓలు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. పంపిణీ చేసిన వారిని సర్పంచ్ సనప సమ్మయ్య అభినందించారు. మన మండలం నుండి సిసి శ్యాంసుందర్, రమేష్, నాగమణి, సరస్వతి, వరలక్ష్మి,లు ఈ పంపిణీలో పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్ధీ వ్యాయామం.. యోగాసనాలు చేయాలి

### -ఆహార అలవాట్లను క్రమ పద్ధతిలో తీసుకోవాలి

### -ఐటిడిఏ డీడీ మణెమ్మ



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** ప్రతి విద్యార్ధి చిన్ననాటి నుండి ఆహారపు అలవాట్లను క్రమ పద్ధతిలో తీసుకుంటూ ప్రతి రోజు వ్యాయామం యోగసనాలు చేస్తే మనస్సు ఉల్లాసంగా ఉండడమే కాకుండా మేధాశక్తి పెరిగి ఆరోగ్యంగా ఉండవచ్చునని ఐటిడిఏ డీడీ మణెమ్మ అన్నారు. దుమ్ముగూడెం మండల పరిధిలో కే.రేగుబల్లి -1బాలికల ఆశ్రమ పాఠశాలలో రోటరీ క్లబ్ ఆద్వర్యంలో ఆదివారం యోగ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఐటిడిఏ డీడీ మణెమ్మ మాట్లాడుతూ .. విద్యార్ధుల్లో ఒత్తిడిని తగ్గించి మానసిక ఉల్లాసాన్ని పెంపొందిం చేందుకు యోగ చేయడం యోగ ఎంతో అవసరం అని ఆమె విద్యార్థినిలకు తెలిపారు. రోటరీ క్లబ్ భద్రాచలం అధ్యక్షురాలు మహాలక్ష్మి ఆధ్వర్యంలో యోగ శిక్షణ జరిగింది. ఈ కార్యక్రమంలో యోగ గురు నరేష్, ఏటీడీవో నర్సింహారావు, రోటరీ క్లబ్ కార్యదర్శి రాజశేఖర్, పాస్ట్ ప్రెసిడెంట్ బ్రహ్మారెడ్డి, అజయ్‌కుమార్, మునికేశవ్, రఫి, నాగేశ్వరరావు, వసంతరావు, బాలాజీ, పలివెల రవికుమార్, విద్యాసాగర్, చలపతి, ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం డీ.నాగమణి పలువురు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్ర బృందం పర్యటన కుట్రభూమి తరమే, నమ్మకండి

### మావోయిస్టు జెఎం డబ్ల్యూపీ కార్యదర్శి వెంకటేశ్



**మేడారం ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భారీగా నష్టపోయిన ప్రజలను మరిచిపోతే శిక్ష తప్పదని మావోయిస్టు పార్టీ జేఎండబ్ల్యూపీ కార్యదర్శి వెంకటేశ్ విలేఖరులకు కరపత్రాలను విడుదల చేశారు. ముంపు ప్రాంతాల్లో నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వం అధికారుల బృందాన్ని పంపింది కానీ వాళ్ల కుట్ర బారిన తనం చూపించారని, దానిని నమ్మవద్దని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొరంచే ప్రాంతం ములుగు జిల్లాలోని మేడారం ఊరట్టం, కాలువపెల్లి, నర్లపురం, ఏటూరునాగారం మండలంలోని కొండాయి, దొడ్ల గ్రామాలలో జంపన్న వాగు ముం భారీ నష్టాన్ని వాటిల్లిందని, కొండాయిలో వరదకు కొట్టుకుపోయి 8 మంది ప్రాణాలను వదిలారని అన్నారు. కేంద్ర బృందం అధికారులు కొండాయి పర్యటించి కంటి తుడుపుగా చూసి ఐటీడీఏ కార్యాలయానికి వచ్చి అధికారులతో సమావేశం అయ్యారు కానీ ఎలాంటి నివేదిక కూడా అడగకా పోవడం ఎంత మాత్రం సమాజాసంగా లేదని, ఇది ఇలా ఉండగా ములుగు జిల్లా కేంద్రంలో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారని, ఆ క్రమంలో సైతం నష్ట ప్రాంతాలను అడగకపోవడం ఎలాంటి హామీలు ఇవ్వకుండా పోయారని పేర్కొన్నారు. దీనిబట్టి చూస్తే రాబోయే ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం అధికారులను పావులుగా వాడుకుని, బూటకపు వాగ్దానలతో వదిలి వేయడమే అవుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఇలాంటి వాగ్దానలను నమ్మవద్దని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో తగిన వ్యక్తిని ఎన్నుకుని సమస్యల పరిష్కారానికి అందరూ కృషి చేయాలని కోరారు.

## వరద బాధిత కుటుంబాలకు ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ చేయూత

### బ్లడ్ డోనర్స్ సేవలు భేష్-ఏఎస్పీ సంకీర్త్

### యువత సేవ భావం కలిగి ఉండాలి.. సీఐ మండల రాజు



**ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త**

మండలంలోని గుర్రాలబావిలో నివాసం ఉంటున్న 40కుటుంబాలకు ఇటీవల వ్చన వరదల వలన వారు చాలా వరకు నష్టపోయారు. ఆ కుటుంబాలకు ఏటూరు నాగారం బ్లడ్ బోనర్స్ రూ.40,000 విలువ చేసే నిత్యవసర వస్తువులను ఆదివారం వారి గ్రామంకు వెళ్లి అందించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిలుగా విచేసి ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్, ఏటూరునాగారం సిఐ మండల రాజు వారకి నిత్యవసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ ప్రజల కోసం పని చేయటం కోసమే పోలీస్ అని, ప్రజలకు ఏ సమస్య ఉన్న నేరుగా తమకి తెలియజేయాలని, యువత సేవా భావం కలిగి ఉండాలని అన్నారు. అనంతరం సిఐ రాజు మాట్లాడుతూ బ్లడ్ డోనర్స్ సేవలు ఇలాగే కొనసాగాలి, బ్లడ్ డోనర్స్ మా సహాయ సహాకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కూనూర్ మహేష్, చెల్పక ఎంపీటీసీ కోట నర్సింహులు, ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్, మెరుగు హరీష్, పెండ్యాల ప్రభాకర్, బండపల్లి సంతోష్, తడక సుమన్, పోట్లూరి విజయ భాస్కర్, ఎండి ఖాజా పాషా, ఎండి అజరుద్దీన్, ఖయ్యుమ్ ఖాన్, మల్యాల పవన్, సందీప్, బుక్క గోపి, సాయి.వికాస్, పెంకల లక్ష్మీ నారాయణ, ఎండి అజ్మత్ ఖాన్, కుర్మా సంతోష్, అలంల చంటి యాదవ్, చెల్పక గ్రామ పంచాయితీ సెక్రటరీ, మామిడి లక్ష్మీనారాయణ, అనంత లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి నిరసన

**పోలీసులకు ఫిర్యాదు చేసిన యువతి**

**గూడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త**

ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి ఇప్పుడు ముఖం చాటేస్తున్నాడని ఆరోపిస్తూ గూడూరులోని ఎస్సీ కాలనీకి చెందిన ఓ యువతి ప్రియుడి ఇంటిముందు బైఠాయించి నిరసన తెలిపిన సంఘటన ఆదివారం జరిగింది. పోలీసుల ప్రమేయంతో తన ఆందోళన విరమించిన యువతి తనకు చట్టపరంగా న్యాయం చేయాలంటూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. స్థానిక ఎస్సీ కాలనీవాసులు, బంధువులు తెలిపిన ప్రకారం అదే కాలనీకి చెందిన యువతి, గూడూరు శివాలయం వీధికి చెందిన కార్తీక్‌లు ఒకరినొకరు ప్రేమించుకోవడమే కాకుండా కలిసి విహారయాత్రలకు కూడా తిరిగారని, తనను పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి వారం రోజులుగా తనకు ముఖం చాటేసి తిరుగుతున్నాడని యువతి ఆరోపించిందని ఆమె



బంధువులు తెలిపారు. తనను వదిలించుకోవాలనే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుసుకొని ఆదివారం ఆ యువకుడి ఇంటికి వెళ్లి బైఠాయించిందని తెలిపారు. కాగా పోలీసుల హామీ మేరకు యువతి ఆందోళన విరమించుకొని జరిగిన సంఘటనపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సోమవారం రోజు సదరు యువకుడిని పిలిపించి విచారిస్తామని పోలీసులు తెలిపారని యువతి బంధువులు తెలిపారు.

# ములుగు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఇద్దరు యువకులు మృతి ఒకరి పరిస్థితి విషమం**

**ములుగు, ఆగస్టు 6, ప్రభాతవార్త :**

ములుగు జిల్లాలో ఆదివారం తెల్లవారు జామున పస్రా నుండి ములుగు వైపు మరో లారీని ఓవర్ టేక్ చేస్తూ అజాగ్రత్తగా అతి వేగంగా వచ్చిన ఇసుక లారీ బైక్‌ను ఢీ కొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ సంఘటనలో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడగా ఇద్దరు యువకులు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ విషాదకర సంఘటన ములుగు మండలం జంగాలపల్లి సమీపంలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం రోల్లగడ్డ తండా గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు





బైక్ పై హైదరాబాద్ నుండి ములుగు మీదుగా స్వగ్రామానికి రాయల్ ఇన్‌ఫీల్డ్ బైక్‌పై శనివారం రాత్రి 11 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి వెళ్తున్నారు. ఈ క్రమంలో జంగాలపల్లి సమీపానికి రాగానే తెల్లవారు జామున 3 గంటల సమయంలో వీరి బైక్‌ను ఇసుక లారీ టిఎస్ 07 యుజె 0239 నెంబర్ గల లారీ ముందు ఉన్న లారీ ని ఓవర్ టేక్ చేసుకుంటూ అజాగ్రత్తగా, అతివేగంగా నడుపడం వలన ఢీకొట్టింది. గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురిని 108 ములుగు ప్రభుత్వాసుపత్రికి తరలించగా భూక్య రాంబాబు చికిత్స పొందుతూ మృతి చెందాడు. మిగతా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా డాక్టర్ల సలహా మేరకు వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ పవన్ కళ్యాణ్ మృతి చెందాడు. నితిన్ కుమార్ ఎంజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుల సోదరుడు గుగులోతు బాలాజీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ప్రమాదానికి కారణమైన ఇసుక లారీ రంగారెడ్డి జిల్లాకు చెందగా డ్రైవర్ మద్దెల పాండుగా గుర్తించినట్లు తెలిసింది.

# వాగు దాటుతూ వ్యక్తి మృతి

**-రాఘవరెడ్డిపేటలో విషాదం**

**టేకుమట్ల, ఆగస్టు 06, ప్రభాతవార్త**

మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామ శివారు చలి వాగు దాటుతూ గోల్లెపల్లి కొమురయ్య (65) అనే వ్యక్తి ఆదివారం మృత్యువాత పడ్డాడు. గత పది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు రాఘవరెడ్డిపేట, టేకుమట్ల మండల కేంద్రం



మధ్య ఉన్న చలి వాగుపై నిర్మించిన బ్రిడ్జి కూలి పోయింది. రాఘవరెడ్డిపేట నుండి ఫ్యాన్ రిపేర్ కోసం కొమురయ్య టేకుమట్లకు బయలుదేరాడు. వాగు దాటుతున్న క్రమంలో నీటి ఉధృతికి గల్లంతయ్యాడు. అక్కడ ఉన్న మత్స్యకారులు, గ్రామస్తులు గమనించి కొమురయ్య ఆచూకీ కోసం గాలించారు. చివరకు గ్రామ శివారు ఒడ్డుకు కొమురయ్య మృత దేహాన్ని గుర్తించి బయటికి తీసుకు వచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. కొమురయ్య మృతితో రాఘవరెడ్డిపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య వజ్రమ్మ, కుమారుడు సంతోష్ ఉన్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై సుధాకర్ సంఘటన స్థలానికి చేరుకొని కుమారుడు సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రాష్ట్రం సిద్ధించి తొమ్మిదేడ్లు గడిచినా నెరవేరని జయశంకర్ సార్ ఆశయం

**నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించి తొమ్మిది సంవత్సరాలు గడిచిన ప్రొఫెసర్ జయశంకర్‌సార్ ఆశయాలు నెరవేరలేదని నర్సంపేట మున్సిపాలిటి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట పట్టణంలో మీ ఇంటికి మన కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా బీఎస్ఎన్ఎల్ టవర్ ఏరియాలో ఇంటింటికి తిరిగి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే ప్రజా సంక్షేమ పథకాలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు రైతులకు ఎకరాకు 15వేల చొప్పున పెట్టుబడి సాయం అందించే కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్‌సార్ కోరుకున్న తెలంగాణ సిద్ధించలేదని వారు ఈరోజు బతికుంటే కంటతడిపెట్టేవారని 1250 మంది విద్యార్థులు,



ఉద్యమకారులు ఆత్మ బలిదానం చేసుకుంటే చలించిపోయిన సోనియాగాంధీ మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే ప్రభుత్వం ఏర్పడి కేసిఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తెలంగాణ అమరవీరుల ఆశయాలు నెరవేరలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం రతన్‌కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల సాంబయ్యగౌడ్, కార్యదర్శి నాంపెల్లి వెంకటేశ్వర్లు, 22వ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కోయ శ్రీనివాస్, తొగరు దేవేందర్, డివిజన్ యూత్ అధ్యక్షులు జీజుల కార్తిక్, ఉపాధ్యయులు సాయిపటేల్, దేశినందీప్, రాసమల్ల బాలు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## గద్దర్‌కు ఘన నివాళ్లు

**నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త**



పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద పలువురు నాయకులు గద్దర్ మృతిపై నివాళ్లర్పించారు. సాంబరాతి మల్లేశం, డ్యాగల, శ్రీనివాస్, షేర్ల శ్రీను, ఎం. రమేష్, ఒంటరి రాములు, షేక్‌జావిద్, పెంతం భాస్కర్, అశోక్, జయ ప్రభాకర్, డేనియల్, తడుగుల విజయ్, యాప బ్రహ్మ, జగన్‌నాయక్, తాళ్ల సునీల్, బోనాల శ్రీను, వీరన్న, వాసునాయక్, రామచందర్, సుధాకర్, మాదాసి బాబు, బి.ఎన్ జాంబవ్, ఎన్ సుమన్, వంటేరు కర్ణాకర్, మహబూబ్‌అలీ, కల్తి ఎల్లయ్య, ఎం.రమేష్, డీ.సాగర్, టి.శ్రీకాంత్, బి.నరేష్, యాకోబ్, జి.ఉర్యనారయణ, జనగాం కుమారస్వామి, దేవిడ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..**

తెలంగాణ యుద్ధనౌక ప్రజాకవి గద్దర్ ఆదివారం మృతిచెందడంతో మండల కేంద్రంలోని వివిధ సంఘాల ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆ మహానుభావుడి ఆత్మ శాంతించాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో నరేష్, లింగయ్య, రాజు, సమ్మయ్య, సురేష్, కోరయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఘనంగా సన్మానం



**చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త**

చెన్నారావుపేటలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ఆదివారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉద్యమ కారులకు ప్రత్యేక కార్పొరేషన్ కాని, సంస్థ కాని ఏర్పాటు చేయాలంటూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ మండల నాయకులు కంది కృష్ణచైతన్య ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు తనవంతుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక మంది ఉద్యమకారుల పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఎంతో మంది ఉద్యమకారులు, యువకులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టారన్నారు. అలాంటి వారి కుటుంబాల కళ నెరవేరబోతుందన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అసెంబ్లీలో సూచించడం శుభసూచికమన్నారు. అనంతరం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ జడ్పిటిసి జన్నుతులు రాంరెడ్డి, ఉద్యమకారులు ఎండి.రఫి, కొమురయ్య, గాజులపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మిత్రుల ఆర్థిక చేయూత



**చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త**

మండలంలోని జల్లి గ్రామంలో బాధిత కుటుంబానికి మిత్రులు చేయూతనందించారు. గ్రామానికి చెందిన ఎండి యాకుబ్ ఇటీవలే అనారోగ్యంత మృతిచెందారు. ఈ మేరకు అతని కుమారుడు ఎండి సర్వర్‌తో కలిసి 2005-2006 విద్యా సంవత్సరంలో జల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించారు. మిత్రుడు కుటుంబానికి రూపాయలు 6500 నగదును అందించారు. ఈ కార్యక్రమంలో సురేష్, శివకోటి, రవిశంకర్, స్వామి, ఒరుగంటి అశోక్, గండం అరవింద్, జక్క అశోక్, సంగెం క్రాంతి, భద్రు, మురళి, దంజ్య తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

**కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఉపాధి హామీ ఏపిఓ నేరడ వెంకన్న, జూనియర్ అసెస్టంట్ రవిశంకర్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ కంప్యూటర్ ఆపరేటర్ మునిమంద బాలయ్య, కాంగ్రెస్ నాయకులు కుమ్మరి అశోక్, గడ్డం కొమురయ్య, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పోలీస్ స్టేషన్‌లో..**

ప్రో.కొత్తపల్లి జయశంకర్ సార్ 89వ జయంతిని పురస్కరించుకొని కాటారం పోలీస్ స్టేషన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావులు హజరయ్యారు.



ఈకార్యక్రమంలో కాటారం ఎస్ఐ ఎం.అభినవ్, ఎస్ఐ-2 కె.ప్రసాద్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**తహశీల్దార్ కార్యాలయంలో..**

కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ ఎ.నాగరాజు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో నాయబ్ తాసీల్దార్ రామ్మోహన్, సీనియర్ అసిస్టెంట్ బానోత్ భాస్కర్, విఆర్ఏలు బందెల జితేందర్,



పట్టి లక్ష్మయ్య, బొడ్డు వెంకటేష్, పప్పుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

**కాటారం గ్రామ పంచాయతీలో..**

కాటారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ తొలిదశ ఉద్యమానికి ఊపిరి పోసి, మలిదశ ఉద్యమానికి మార్గదర్శి, తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి అయిన ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్, కాటారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా సునీల్‌రెడ్డి

**-నిత్యావసర సరుకుల పంపిణీ**



**మల్హర్‌రావు, ఆగష్టు 6, ప్రభాతవార్త**

మండలంలోని మల్లారం, చిన్నతూండ్ల గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఇండ్లలోకి నీరు చేరి వరదల్లో నష్టపోయిన బాధిత కుటుంబాలకు బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అండగా నిలిచారు. ఈమేరకు వారికి నిత్యావసర సరుకులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఓబిసీ మోర్చా మండల అధ్యక్షుడు గంగాధరి సమ్మయ్య, నాయకులు దేనవేన దేవేందర్, సీనీయర్ నాయకులు సంపత్ రావు, లింగన్నపేట అశోక్, పులిగంటి రాజమల్లు, రాకేష్, అంబాల శేషు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

**మల్హర్‌రావు, ఆగష్టు 6, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రో.జయశంకర్ జయంతి వేడుకలను ఆదివారం ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో ఏపిఓ హరీష్, మండల పరిషత్ సిబ్బంది, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ప్రజానాయకుడు గద్దర్‌కు కాంగ్రెస్ ఘన నివాళులు



**భూపాలపల్లి రూరల్, ఆగష్టు 6, ప్రభాతవార్త**

భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘన నివాళులను కాంగ్రెస్ నాయకులు అర్పించారు. సమాజంలోని అణగారిన వర్గాలను చైతన్యం చేశాడని గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈకార్యక్రమలో టిపిసీసీ సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, ముఖ్య నాయకుఉలు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, వెంకి యాదవ్, రూరల్ యూత్ అధ్యక్షుడు తోట రంజిత్, పొనగంటి శ్రీనివాస్, మధూకర్ రెడ్డి, బౌత్ రాజేష్, విజయ్, పుల్ల మహేష్, ఖాసీం తదితరులు ఉన్నారు.

## వాహనదారులు సరైన అనుమతి పత్రాలు కల్గి ఉండాలి

**-గణపురం ఎస్ఐ మచ్చ సాంభమూర్తి**

**గణపురం, ఆగష్టు 6, ప్రభాతవార్త**




మండలకేంద్రంలోని జీపు, ఆటో వాహనదారులతో ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మచ్చ సాంభమూర్తి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. వాహనదారులు ప్రయాణీకుల పట్ల మర్యాద కల్గి ఉండాలని అన్నారు. వాహనదారులు నిర్ణీత వేగంతో నడపాలని, డ్రైవర్‌లు డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్‌తో పాటు సరైన అనుమతి పత్రాలు కల్గి ఉండాలని అన్నారు. మండల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కూడా చేపడుతామని తెలిపారు.

## జయశంకర్ సేవలు చిరస్మరణీయం

**-ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్**

**-ములుగుపల్లిలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు**



**మహముత్తారం, ఆగష్టు 6, ప్రభాతవార్త**

మహముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీలో ఆదివారం జయశంకర్ సార్ జయంతి వేడుకలను సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మల్లయ్య గౌడ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పరితపించిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని అన్నారు. ఆయన సేవలు యావత్ తెలంగాణ రాష్ట్రానికి అంకితమన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వార్డు సభ్యులు కొర్రల్ల సమ్మయ్య, గద్రేపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు బొంపెల్లి వెంగళ్ రావు, దయ్యాల బాపు, అధ్యక్షులు వేముల బాలక్రిష్ణ, యూత్ అధ్యక్షులు బూతం మధూకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్ ఆసుపత్రిలో జక్కు పరామర్శ



**కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ యొక్క వ్యక్తిగత డ్రైవర్ సతీష్ మామ లింగయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ పరమార్శించారు. ఈమేరకు అక్కడి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈపరామర్శలో వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు నరివెద్ది శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి బిజేపి నాయకుల పరామర్శ

**మల్హర్‌రావు, ఆగష్టు 6, ప్రభాతవార్త**



బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గంగారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బండం బాపురెడ్డి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలో బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఒడి ఎన్‌జిఓ అన్నదాత ప్రాజెక్ట్ టెక్నో డన్స్ అకాడామీ ఆధ్వర్యంలో అన్నదానం

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలోని ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో ప్రారంభించబడి దానికి కొనసాగింపుగా ఆదివారం రోజున బెల్లంపల్లి పట్టణంలో అన్నమోరామచంద్ర అని అలమటించే ఎందరో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి 200వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. స్నేహితుల దినోత్సవం సందర్భంగా పేరు చెప్పుకోని దాత మదీన టెంట్ హౌజ్ ఉస్మాన్ సహకారంతో అన్నదానం చేయడం జరిగింది. బెల్లంపల్లి పట్టణంలో కాంట చౌరస్తా పల్లేటూరి బస్టాండ్ నందు యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ బెల్లంపల్లి బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడామీ గ్రాండ్ మాస్టర్ హనుమండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 200వ సారి అన్నదాన కార్యక్రమం సాగింది. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. అమ్మ ఒడి సభ్యులు హనుమండ్ల సువర్ణ, అమూల్య, గన్నేవరం తిరుమల చారి, రంగ సురేష్, సిద్దమల్ల రఘు, దొమల మధుకర్, మేడిపల్లి రమేష్, కామేరా శివ, శ్రీనివాస్, యూసఫ్, చెందుపట్ల లింగన్న తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**జన్నారం, ప్రభావార్త**

తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన ఉద్యమానికి దిశా నిర్దేశం చేసి ఒక దిక్సూచి లా నిలిచి ఉద్యమం ముందుకు నడవడంలో ముఖ్య పాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని జన్నారం మండల విశ్వ బ్రహ్మణ సంఘం అధ్యక్షుడు కడార్ల నర్సయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో అందరికీ రాష్ట్ర అవశ్యకత గురించి తెలియచేసి అందరిలో చైతన్యం తీసుకువచ్చి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ఉద్యమంలో తోడు నీడగా ఉండి ఉద్యమం దిగ్విజయంగా ముందుకు సాగడంలో ప్రొఫెసర్ జయశంకర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. అంతటి మహానీయుడు విగ్రహానికి పూలయాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నర్సిగోజు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు చీలోజు రాజబాబు, ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్, కార్యదర్శి దానోజు శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి 12వ వార్డులో పగిలిపోయిన వాటర్ పైప్ లైన్‌కు మరమ్మతులు

**-వార్డులో ఇంటింటికి మిషన్ భగీరథ వాటర్ ట్యాప్ కొత్త కనెక్షన్లు**

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలోని 12వ వార్డు కాల్ టెక్స్ ఏరియాలో వివేకానంద స్కూల్ లైన్‌లో మినీ వాటర్ సప్లైకి సంబంధించిన పైప్ లైన్ పగిలిపోవడం వల్ల దాదాపు సుమారు ఆ లైన్ మొత్తం నీటికి ఇబ్బంది అయ్యింది వార్డు కౌన్సిలర్ నెల్లి శ్రీలత ఆధ్వర్యంలో, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేతా-శ్రీధర్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య సహకారంతో కొత్త పైప్ లైన్ వేయించి నీటి సరఫరా పునరుద్ధరించడం జరిగింది. అంతే కాకుండా ఎరెవరికైతే మిషన్ భగీరథ వాటర్ టాప్ కనెక్షన్స్ లేని వారికి ఇంటింటికి కొత్త ట్యాప్ కనెక్షన్స్ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నెల్లి రమేష్, వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, మిషన్ భగీరథ పంప్ ఆపరేటర్ సింగన్న, బస్తీ ప్రజలు, వార్డు శానిటేషన్ వర్కర్స్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

కుంటాల మండలంలోని బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని కల్లూర్ సాయిబాబా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి గంగామణి బుచ్చన్న, టీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తు, ఆత్మ చైర్మెన్ అశోక్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ తూర్పాటి వెంకటేష్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ప్రవీణ్, కఉంటాల సర్పంచ్ సమత వెంకటేష్, అంధకూర్ సర్పంచ్ కిషన్ దౌనెల్లి సర్పంచ్ అహ్మద్, ఓలా సర్పంచ్ కనీస్ ఫాతిమా, హైమద్, లింబ సర్పంచ్ ఆనంద్‌రావు పటేల్, లింబా కె సర్పంచ్ మల్లేష్, ఎంపిటిసి మధు, మార్కెట్ కమిటి డైరెక్టర్ సాయి, ఏఎంసి డైరెక్టర్ గజ్జారాం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ భోజన్న, రమణగౌడ్, ఖాదిర్, మురళీ , రజిని, ఇంద్రారెడ్డి, రాజు, శ్రీను, రమేష్, సునీల్ రెడ్డి, గోకుల్, తాటి మహేష్, గోపఆల్, ఉదయ్, రాకేష్, మహిపాల్, గజేంధర్, చందు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## నూతన మజీద్ నిర్మాణ పనులు ప్రారంభం



**పర్వతగిరి, ఆగస్టు 6, ప్రభాతవార్త**

మండలంలోని వడ్లకొండ గ్రామంలో మజిలీస్ తహపూజే కత్మెను బువ్వత్ వరంగల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన మజీద్ నిర్మాణం కొరకు ముగ్గు పోశారు. దీనికి ముఖ్య అతిథులుగా ట్రస్ట్ పెద్దలు హజార్ మౌలాన సయ్యద్ అయూబ్‌ఖాసీం, జడ్పి కోఆప్షన్ సభ్యులు మహ్మద్ సర్వర్, మండల పార్టీ అధ్యక్షులు మహ్మద్ అబ్జల్, మండల మైనార్టీ నాయకులు గౌస్‌పాషా హాజరయ్యారు. గ్రామంలోని గ్రామ పంచాయతీ పాలకవర్గం సహకారం వివిధ పార్టీల పెద్ద సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతమైనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పంతంగి ఉప్పలయ్య, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బోంపెల్లి స్వామిరావు, మాజీ ఉపసర్పంచ్ వేలందాసు వెంకన్న, టిఆర్ఎస్ నాయకులు జుట్టుకొండ చిన్న నర్సయ్య, మధుకర్, పట్టాపురం ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**ముధోల్, ప్రభాతవార్త :**

ముధోల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం రోజున ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి జన్మదిన వేడుకలను ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిదులు, నాయకులు, అధికారులు కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లప్పుడూ ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టాలు తెలుసుకుంటూ అనునిత్యం ప్రజల కోసం పనిచేస్తూ, ఆయన నూరెళ్లు పోసుకుని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పోతన్న యాదవ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

**నస్పూర్, ప్రభాతవార్త**

భారత జాగృతి విద్యార్థి విభాగం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు తోకల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు లింగంపల్లి ప్రేమ్‌రావు, సాహిత్య విభాగం అధ్యక్షులు దుర్గం రాజేశం గౌడ్, జాగృతి నాయకులు ఆంజనేయులు, కిట్టు, రాజేశ్, రఘు, వేణు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పెద్దిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు

**నల్లబెల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీన్‌గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గాన్ని గతంలో ఎవరు చేయలేని విధంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పెద్దిపై కాంగ్రెస్ నాయకులు అవాకులు చెవాకులతో పాటు బురద చల్లే ప్రయత్నాలు చేయడం శోచనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన దొంతి మాధవరెడ్డి గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3వేల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఎంపిక చేస్తే ఎక్కడ కేసిఆర్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందో అని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఎంపిక చేయలేదని ఆయన పేర్కొన్నారు. దీనిపై ఆధారాలతో సహా బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. మరో పక్క అభివృద్ధి పనులను కాంట్రాక్టు రూపంలో చేజిక్కించుకున్న మాధవరెడ్డి ఆ పనులను చేపట్టక పోవడంతో రెండు పర్యాయాలు అపరాద రుసుముగా 50లక్షల రూపాయలు చెల్లించింది నిజం కాదా అన్నారు. మరికొన్ని పనులు దొంతి నిర్లక్ష్యంతో రద్దయిన మాట నియోజకవర్గ ప్రజలందరికి తెలుసు అన్నారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గానికి అభివృద్ధి ఫలాలు అందుకున్నప్పుడు స్వాగతించాలే తప్పా అబండాలు వేయడం మంచి పద్దతి కాదన్నారు. ప్రస్తుతం అభివృద్ధి పనులు, మాధవరెడ్డి హయాంలో జరిగిన అభవృద్ధి పనులను బహిరంగా చర్చిద్దామని ఆయన సూటి ప్రశ్న



వేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకు నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడాలని లేని పక్షంలో రాభోయే రోజుల్లో ప్రజలే బుద్విచెబుతారని ఆయన హెచ్చరించారు. వీరి వెంట మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, క్లస్టర్ ఇంచార్జిలు స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు, మండల శాఖ, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్‌సార్ జన్మదిన వేడులకు

**నర్సంపేట, జులై 6, ప్రభాతవార్త**

నర్సంపేట పురపాలక కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫేసర్ కొత్తపెల్లి జయశంకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నాయిని వెంకటస్వామి, కౌన్సిల్ సభ్యులు తిరుమల దేవోజు, జుర్రు రాజు, శ్రీమతి కవిత, లూనాఆవత్ రాంబాబు, శ్రీదేవి రామసహాయం, మినుముల రాజు, ఽ, గందె రజిత, కీర్తి రాయిని, నాగిశెట్టి పద్మ, గడ్డమీది సునీత, మహబూబ్ పాషా, మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో..**

స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు తెలంగాణ స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి




సందర్భంగా నెక్కొండ మండలం బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజ హరికిషన్, ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షుగు సంగాని సూరయ్య, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, కొణిజేటి బిక్షపతి తాటిపల్లి శివకుమార్, కారింగుల సురేష్, మండల నాయకులు, సర్పంచ్‌లు ఎంపిటిసిలు, మాజీ ప్రజాప్రతినిదులు, పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..**

ప్రొఫేసర్ జయశంకర్‌సార్ జయంతి వేడుకలు ఆదివారం మండలంలోని అన్ని గ్రామాలలో వివిధ పార్టీలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో గనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో ఉదయ్ కుమార్ జయంతి వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ ఆధ్వర్యంలో జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలు నిర్వహించారు. ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ ఎంపిపిలు క్లస్టర్ ఇంచార్జిలు మండల స్థాయి, గ్రామస్థాయి, పాల్గొన్నారు.

## ప్రమాదం పొంచి ఉంది.. ప్రయాణికులు జరబద్రం



**చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త**

నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే ప్రధాన రహదారి స్వంసమై ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా మారిన దుస్థితి మండల కేంద్రంలో నెలకొంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెన్నారావుపేటలోని కోపాకుల చెరువు పెద్ద ఎత్తున మత్తడి పోసింది. అట్టి నీటి ప్రవాహం నర్సంపేట, నెక్కొండ ప్రధాన రహదారి రోడ్డు మీద నుండి ఉదృతంగా ప్రవహించింది. దీంతో వరద తాకిడికి ప్రధాన రహదారి వైపు సుమారు 100 మీటర్ల పొడుగున ద్వంసమైంది. చెన్నారావుపేట మీదుగా నిత్యం వాహనాల రద్దీ కొనసాగుతుంది. ఇదే మార్గంలో ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర వాహనాలు వెళ్ళి వస్తుంటాయి. అంతేగాక అతి సమీపంలోని గొయ్యి దర్శనమిస్తుంది. దెబ్బతిని గొయ్యితో ప్రమాదం పొంచి ఉందని పలువురు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి దెబ్బతిని నేటికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. తాత్కాళిక మరమ్మత్తులుకాని సూచిక బోర్డులు కానీ ఏర్పాటు చేయక ఆర్అండ్‌బి అధికారులు, గ్రామ పంచాయతీ నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## దాడిచేసిన రియల్టర్లపై కేసు నమోదు

**నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త**

రియల్ ఎస్టేట్ భూమి వివాదంలో తలెత్తిన గొడువల వల్ల కుటుంబంపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ రవికుమార్ తెలిపారు. నెక్కొండ రోడ్డులో షేర్ల వీరస్వామి కుటుంబంపై రియల్టర్లు బత్తిని శ్రీనివాస్, చెలుపూరి శ్రీనివాస్, ముంజాల శ్రీనివాస్, గోయిల శ్రీనివాస్‌లతో పాటు మరో ఐదుగురు దాడి చేశారని ఫిర్యాదు వీరస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కొనసాగుతున్న పంచాయతీ సిబ్బంది



**నల్లబెల్లి,ఆగస్టు 6, ప్రభాతవ్రార్త :**

పంచాయతీ సిబ్బంది సమ్మె ఆదివారం నాటికి 32వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు ఎండి.యాకుబ్‌పాషా మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లోనైనా తమ సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో సమ్మెను ఉదృతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పడాల రాజ, పులిచక్రపాణి, రాజ్‌కుమార్, కుమారస్వామి, రామ్‌చందర్, రాజు, రాజేష్, రమేష్,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జడ్పిఫ్లోర్‌లీడర్

**నల్లబెల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త**



మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామానికి చెందిన ఎద్దు రాజయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ మృతుని కుటుంబాన్ని స్థానిక జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పరామర్శించడంతో పాటు మృతదేహంపై పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. వీరి వెంట స్థానిక సర్పంచ్ మామిండ్ల మోహన్‌రెడ్డి తదితర నాయకులు ఉన్నారు.




## మెగా రక్తదతాన శిబిరాన్ని నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త**



ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపు క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన వేడుకలో జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సమక్షలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపారు. సుమారు 100 యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థలకు అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అదేవిధంగా పార్టీలకతీతంగా ప్రజా సంఘాల నాయకులు, యువకులు పెద్దె ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపస్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, పార్టీ ముఖ్య నాయకులు ప్రముఖ వైద్యులు డా.లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, శానబోనఇన రాజ్‌కుమార్, నర్సంపేట రైరల్ మండల ఎంపిపి మోతో కళావతి పద్మనాభరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్, పారీన నాయకులు,పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..**

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లబెల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ కేక్ కట్ చేసి మిఠాయిలు, పండ్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ క్లస్టర్ ఇంచార్జిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

**నెక్కొండలో..**

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నెక్కొండ అంబేద్కర్ సెంటర్‌లో జన్మదిన వేడుకలు బారాస పార్టీ నెక్కొండ మండల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజ హరికిషన్, ఫ్యాక్, చైర్మన్ మారం రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సంగాని సూరయ్య, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, కొణిజేటి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## వసతులు లేక కనుమరుగవుతున్న నర్సంపేట మూగజీవాల అంగడి



**నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త**

కనీస సౌకర్యాలు లేక నర్సంపేట మూగజీవాల అంగడి కనుమరుగువుతుందని జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరికి మధూకర్ అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలో ఉన్న అంగడిని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సందర్శించి అంగడికి వచ్చిన గొర్రెలు, మేకల అమ్మకం కొనుగోలు దారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పరికి మధూకర్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో అందరికి అందుబాటులో ఉండే విధంగా ఈ అంగడి ఉందని గతంలో చుట్టు పక్క జిల్లాలకు విస్తరించి గొర్రెలు, మేకలు, ఎడ్లు బర్లు ఇతర మూగజీవాలు అమ్మకాలు కొనుగోళ్లు ఎక్కువ మొత్తంలో జరిగేవని క్రమ క్రమంగా సౌకర్యాలు లేక కేవలం గొర్రెలు, మేకలు, మాత్రమే అమ్మకాలు కొనుగోలు జరుగుతున్నాయని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నిరంతరం పట్టణ కేంద్రంలో ఉన్నప్పటికి అందరి పర్యవేక్షణ కరువైందని అన్నారు. మూగ జీవుల పెంపకం దారుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చల్లా మల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు జలిక లింగన్న, జక్క రవి, శ్రీను, పేరబోయిన నరేష్, కుక్కల రాజు, కంచె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బూర్గుపేట వరద ప్రాంతంలో మాజీ మంత్రి కుమారుడి పర్యటన

**మృతుల కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం**

**వరద బాధితుల కుటుంబాలకు నిత్యావసర వస్తువులు**

**సిఎం కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లి బాధితులను ఆదుకుంటా**

**ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డా. అజ్మీర ప్రహ్లాద్**



ములుగు, ఆగస్టు 6, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండలంలోని బూర్గుపేట, లక్ష్మీదేవిపేట వరద ప్రభావిత ప్రాంతంలో ములుగు మాజీ మంత్రి స్వర్గీయ అజ్మీర చందూలాల్ కుమారుడు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డా. అజ్మీర ప్రహ్లాద్ ఆదివారం పర్యటించారు. వరదలో చనిపోయిన కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం, బియ్యం, దుస్తులు అందించగా, సుమారు 120 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. ప్రహ్లాద్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మారేడు గొండ చెరువు తెగిపోయి రైతుల పంట పొలాలు పూర్తిగా కొట్టుకుపోయి తీవ్రంగా నష్టపోవడంతో పాటు ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు గల్లంతు కావడం బాధాకరమని తెలిపారు. వరద బాధితుల పరిస్థితిని, రైతులు నష్టపోయిన పరిస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. వరద తాకిడి ఇళ్లు కూలిపోయిన బాధిత కుటుంబాలకు గృహలక్ష్మీ పథకం ద్వారా ఇండ్లు మంజూరు య్యేలా చూస్తానని ఆయన తెలిపారు. అలాగే మల్లయ్య పల్లె గ్రామానికి వెళ్లి అక్కడ వరద కారణంగా నష్టపోయిన బాధిత కుటుంబాలను కలిసి వారితో మాట్లాడి నిత్యావసర వస్తువులు, దుస్తులను అందజేసి నేనున్నాని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ జడ్పీటీసీ గై రుద్రమదేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేష్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు కూరేళ్ల రామాచారి, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కుటుంబరావు, ఎంపీటీసీ కందారపు మధూకర్, ఉపసర్పంచ్ దిలీప్, మల్లయ్యపల్లె సర్పంచ్ జగరాం, లక్ష్మీదేవిపేట సర్పంచ్ గట్టు కుమారస్వామి, వెంకటాపూర్ మండల సోషల్ మీడియా ఇంచార్జీ మునిగంగి నరేంద్రచారి, నాయకులు అబ్బ గోపాల్ రెడ్డి, చంటి భద్రయ్య, రాజు, కర్ర రవీందర్, గండ్ర ప్రవీణ్ రావు, మాజీ ఎంపీటీసీ రమణయ్య, నారాయణ పూర్ మాజీ సర్పంచ్ సామర్ల రాజమొగిలి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



ఏటూర్‌నాగారం, ఆగస్టు 06, ప్రభాతవార్త: మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ 89వ జయంతి వేడుకలను భారత రాష్ట్ర సమితి ఏటూర్‌నాగారం మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలోగల ప్రొ॥ జయశంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సాధనలో అహింసా మార్గంలో రాష్ట్రాన్ని సాధిండంలో కీలక ఉద్యమ నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఒక్క నెత్తుటి బొట్టు చిందించకుండా స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చాలనే ఆకాంక్షను నెరవేర్చి రాష్ట్రాని సాధించి పెట్టిందని, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని మన సీఎం కేసీఆర్ ప్రొ॥ జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగిస్తూ నీళ్లు, నియామకాలు అనే నినాదందో తెలంగాణలో ఉన్నటువంటి ఒనరులను అన్నింటిని ఉపయోగించుకొని అణతి కాలంలోనే అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్ర భాగాన నిలిపిన ఘనత కేసీఆర్‌కు దక్కిందని కొనియాడారు. మనమంతా ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి సలీం, ఎంపీపీ అంతంటి విజయ, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, సీ నియర్ నాయకులు తుమన మల్లారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్‌డి సర్దార్ పాషా, మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ సప్పిడి రామనర్సయ్య, మండల పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు ఈసం స్వరూప, వావిలాల రాంబాబు, దన్నపనేని కిరణ్, కాళ్ల రామకృష్ణ, రామన్నగూడెం సర్పంచ్ దొడ్డ కృష్ణ, లొటపిటల రాజేష్, షాపల్లి గ్రామ కమిటీ అ ధ్యక్షుడు మాదరి రాంబాబు, చల్పాక గ్రామ కమిటీ అధ్యక్షుడు బోడ శంకర్, కందగట్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు కెకె రంజిత్, ఖాత యాదగిరి, దొడ్డ వాణి, సంఘం లక్ష్మీ, సోయం కమల, మందపెల్లి చంద్రం, గోస్కుల రాంబాబు, కుమ్మరి చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ కుటుంబాన్ని పరామర్శించిన సీతక్క

ములుగు, ఆగస్టు 6, ప్రభాతవార్త :



హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ అకస్మాత్తుగా మరణి ంచిన ప్రజా గాయకుడు గద్దర్ కుటుంబాన్ని ఏఐసిసి జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో గద్దర్ ప్రముఖ పాత్ర పోషించారు. తన గళంతో అన్యాయాన్ని ప్రశ్నించి పీడిత తాడిత ప్రజలకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తి ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని ఆమె తెలిపారు. గద్దర్ మృతి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తీరని లోటని, ఆయన మరణం తనను ఎంతగానో కలచివేసిందని సీతక్క ఆవేదన చెందారు.

## బిఆర్ఎస్ నాయకుల స్నేహితుల దినోత్సవ వేడుకలు

**అన్ని బంధాల కన్నా స్నేహ బంధం గొప్పది**

**ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డా.ప్రహ్లాద్**



ములుగు, ఆగస్టు 6, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రంలో భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులు స్నేహితుల దినోత్సవం జరుపుకున్నారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డా. అజ్మీర ప్రహ్లాద్ మాట్లాడుతూ బంధువులు, బంధుత్వాల కంటే స్నేహ బంధం గొప్పదని అన్నారు. ఆపద కాలంలో స్నేహితులు ఒకరికొకరు అండగా ఉండాలని కోరారు. స్నేహపూర్వకంగా ఉండటంతో మానసిక ధైర్యం పెరుగుతుందని ఆయన అన్నారు. ములుగు జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతంగా ఉందని, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు అండగా ఉండటమే గాక జిల్లా ప్రజలకు ఆసరాగా నిలువాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్, గై అశోక్, చంటి భద్రయ్య, కుటుంబరావు, కూరేళ్ల రామాచారి, గువ్వ వీరస్వామి, మూడు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ మృతిపట్ల కన్నీటి నివాళి అర్పించిన

**తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు కిషన్**

ములుగు, ఆగస్టు 6, ప్రభాతవార్త :



ప్రజా యుద్ధ నౌక గద్దర్ మృతిపట్ల తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు, ములుగు జిల్లా ఇంచార్జీ అచ్చునూరి కిషన్ కన్నీటి నివాళులర్పించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఆయన కీలకపాత్ర పోషించారని అన్నారు. నిరుపేదల పక్షాన గద్దరన్న తన జీవితాంతం పోరాడిన యోధుడని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో భాగంగా ఆయన 2009 లో ములుగు కు వచ్చిన సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరిగిన మలి దశ ఉద్యమం విద్యార్థుల పాత్ర అనే అంశంపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన పాల్గొని గద్దర్‌తో కరచాలనం చేశారు. ఈ సందర్భంగా అచ్చునూరి కిషన్ మాట్లాడుతూ ప్రజాపోరు బిడ్డ గద్దరన్న మృతి ప్రజలకు తీరని లోటని ఆయన అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని కిషన్ పిలుపునిచ్చారు.

## బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టం

**డిడబ్ల్యుఓ ఇ. ప్రేమలత**

వెంకటాపూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త : బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని, ప్రతి తల్లి విధిగా తమ బిడ్డకు పాలుపట్టాలని ములుగు డిడబ్ల్యుఓ ఇ. ప్రేమలత అన్నారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగా లక్ష్మీదేవిపేటలో ఏర్పాటు చేసిన 5 అంగన్‌వాడీల కార్యకర్తలు, తల్లులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని, ప్రభుత్వం అందించే పౌష్టికాహారం విధిగా తీసుకొని ఆరోగ్యంగా ఉంటూ ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనివ్వాలని ఆమె తెలిపారు. తల్లిపాలు తనయులకు ముద్దని ప్రేమలత అన్నారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలతో పాటు ఎదిగిన కొద్ది పౌష్టికాహారం తినిపించి ఆరోగ్యవంతమైన వ్యక్తిగా తీర్చిదిద్దాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గట్టు కుమార స్వామి, సూపర్ వైజర్ సుజాత, అంగన్‌వాడీ టీచర్‌లు మాధవి, సరోజన, సబిత, రజని, సంధ్యలు పాల్గొన్నారు.



## స్నేహితుల దినోత్సవ రోజున మధుర స్మృతులు

ములుగు, ఆగస్టు 6, ప్రభాతవార్త :



స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నల్ల గుంట గ్రామం జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో చదువుకున్న 1982 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు జూమ్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సుమారు 20 మందికి పైగానే ఉన్న స్నేహితులు స్వీట్ ఫ్రెండ్స్ పేరుతో వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసుకుని నిత్యం ఒకరికొకరు మద్దతుగా ఉంటున్నారు. వివిధ ప్రొఫెషనల్స్‌లో స్థిరపడిన మిత్రులు అందరు సుమారు గంట పాటు మాట్లాడుకున్నారు. ఆత్మీయ మిత్రులంతా సుమారు 40 ఏళ్ల వెనక్కి వెళ్లి తాము చదువుకున్న రోజులను గుర్తుచేసుకున్నారు. త్వరలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి తాము చదువుకున్న పాఠశాలకు ఏదైనా చేయాలనే తలంపులో ఉన్నారు. ఈ సందర్భంగా పెండ్యాల సరేంద్రం, చొక్క వెంకటేశ్వర్ రావు, వెంకటేశ్వర్ రావు, హట్కూర్ శంకర్, రవీందర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# జనగామ రైల్వేస్టేషన్ అభివృద్ధికి శంకుస్థాపన

**ఫలించిన ఎంపీ కోమటిరెడ్డి కృషి**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**
దేశవ్యాప్తంగా 508 రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులను ప్రధాని మోదీ ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. తెలంగాణలోని 21 రైల్వే స్టేషన్ల అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించిన సమావేశంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ భువనగిరితోపాటు జనగామ రైల్వే స్టేషన్ల అభివృద్ధిపై తాను పీఎం మోదీ, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ని కొన్నాళ్ల క్రితమే కలిశానని వారు సానుకూలంగా స్పందించి రైల్వే స్టేషన్ల అభివృద్ధిపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు. దేశంలో రైల్వే వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు వందే భారత్ ట్రైన్స్, రైల్వే స్టేషన్ల అభివృద్ధి, పలు కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ప్రజల రద్దీని దృష్టిలో పెట్టుకుని రానున్న రోజులలో ఈ రెండు రైల్వేస్టేషన్లను కొత్త మోడల్‌లో అభివృద్ధి చేయాలని తాను కోరడం జరిగిందన్నారు. ఎంఎంటీఎస్ ట్రైన్ ఘట్‌కేసర్ వరకే ఉందని దాన్ని పొడిగింపులో భాగంగా రాయగిరి వరకే వేయాలని ప్రపోజల్ వచ్చిందని కానీ దాన్ని మాట్లాడి యాదగిరి గుట్ట వరకు పొడగించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా కట్టకుండా ఉంటే ఇలా కుదరదని పీఎం మోదీతో చర్చలు జరిపి రాష్ట్రంతో సంబంధం లేకుండా ఎంఎంటీఎస్ పొడగించాలని కేంద్ర మంత్రితో మాట్లాడానన్నారు. ఇరువురూ సానుకూలంగా స్పందించారని, యాదగిరి గుట్ట వరకు కొత్త లైన్ వేస్తున్నామని చెప్పారని అదేవిధంగా జనగామ వరకు ఎంఎంటీఎస్ పొడగిస్తామని హామీ ఇవ్వడం సంతోషకరమన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రి అయినా కేంద్రంతో మాట్లాడి చర్చలు జరిపితేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. తెలంగాణలోనే కాదు, ఉమ్మడి ఏపీలోను ఎక్కువ నిధులు తీసుకొచ్చింది తానేనని గుర్తు చేశారు. రహదారులు, ఫ్లైఓవర్ల కోసం కేంద్రంతో ఎన్నోసార్లు చర్చలు జరిపానని తాను అనుకున్న పని సాధించానన్నారు. విజయవాడ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం చర్చలు జరుపానని, సీఎం కేసీఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వరని అందుకే కేంద్రంతో మాట్లాడుకోవాల్సి వస్తుందన్నారు. కరోనా కారణంగా మధ్యలో పనులు ఆగినా తర్వాత పనులు చేయించడం జరిగిందని, బీఆర్ఎస్, బీజేపి ఎంపీలకు కూడా ఇది సాధ్యం కాలేదన్నారు. ఎమ్మెల్యేని, మంత్రిని ఈ కార్యక్రమానికి రావాలని కోరినా వారు రాకపోవడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, బీజేపి జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి, బీజేపి సీనియర్ నాయకులు కేవీఎల్ఎన్ రెడ్డి, ఇతర పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.





## వరంగల్ ప్రజలకు
# నిత్యం అందుబాటులో ఉంటా

**డిజిటల్‌తో కూడిన సామాజిక గోడపత్రిక విడుదల**

**బిజెపి సంక్షేమ పథకాలు సమాచారం అందుబాటులో**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**

**వరంగల్ ఆగష్టు6 ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీ చేసడుతున్న సంక్షేమ పథకాలు, తాజా సమాచారం నగర ప్రజలకు అందుబాటులో ఉంచడానికి డిజిటల్ ఆప్‌తో కూడిన సామాజికి గోడప్రతిని ఆదివారం వరంగల్ తూర్పు బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు విడుదల చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అందు బాటులో ఉంచడానికి డిజిటల్ ఆప్‌తో కూడిన సామాజికి గోడప్రతిని అందుబాటులోకి తేవడం జరిగిందని తెలిపారు. బిజెపి తాజాగా చేపడుతున్న అభివృద్ధి ప్రభుత్వం సమాచారం వెంట వెంటనే తెలుస్తుందని ప్రజలకు మరింత దగ్గరకు సేవలను అందుబాటులోకి తీసుకు రావడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. బిజెపి పార్టీ చేస్తున్న వివిధ కార్యక్రమాలు తాజా నిర్ణయాలు దేశ అభివృద్ధికి సలహాలు సూచనలు తమతో పంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# క్రషర్ పేలుళ్లపై రైతుల ఆందోళన

**రాస్తారోకో చేసిన గాజులగట్టు వాసులు**

**గూడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త**
మండలంలోని పొనుగోడు శివారు బోడగుట్ట వద్ద నిర్వహిస్తున్న స్టోన్ క్రషర్‌లో కొనసాగుతున్న పేలుళ్లపై గాజులగట్టు గ్రామానికి చెందిన రైతులు, యువకలు, మహిళలు ఆదివారం ఆందోళనకు దిగారు. గుట్టను పగలగొట్టేందుకు చేపడుతున్న బ్లాస్టింగ్‌ల వల్ల రాళ్లు ఎగిరి వచ్చి పంట పొలాల్లో, రోడ్డుపై పడుతున్నాయని, పేలుళ్ల ధాటికి గ్రామాల్లో ఇళ్లు అదిరి గోడలు బీటలు వారుతున్నాయని వారు ఈ సందర్భంగా ఆరోపిస్తూ క్రషర్ గేటు వద్ద బైఠాయించి ఆందోళనకు దిగారు. గూడూరు–నెక్కొండ ప్రధాన రహదారిపై ఈ క్రషర్ ఉండడంతో ఆందోళనకారులు రోడ్డుపై రాస్తారోకో కూడా చేపట్టారు. దీంతో ఆ మార్గంలో వెళ్లే వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విశయం తెలుసుకొన్ని అక్కడికి చేరుకున్న క్రషర్ యజమానిని లోనికి వెళ్లకుండా గేటు వద్దనే ఆపి ఆయనను నిలదీసారు. దీంతో ఆందోళనకారులకు, క్రషర్ యజమానికి మధ్య కొద్దిసేపు వాగ్వివాదం చోటు చేసుకోగా ఆయన అక్కడి నుండి నిష్క్రమించారు. గాజులగట్టు గ్రామస్తులు క్రషర్ వద్ద ఆందోళనకు దిగారని తెలుసుకున్న పోలీసులు వెంటనే ఫోన్ ద్వారా గ్రామస్తులను సంప్రదించి శాంతపరిచారు. క్రషర్ వల్ల ఎదురవుతున్న ఇబ్బందులు ఏమైనా ఉంటే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇస్తే దానిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ఆందోళన విరమించుకున్న గ్రామస్తులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా గాజులగట్టు గ్రామానికి చెందిన రైతు కోఆర్డినేటర్ నాయిని భిక్షపతి మాట్లాడుతూ స్టోన్ క్రషర్‌లో పేలుళ్ల వల్ల తమ గ్రామస్తులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, రా త్రి వేళల్లో జరుపుతున్న బ్లాస్టింగ్ వల్ల పెద్దపెద్ద రాళ్లు ఎగిరొచ్చి పొలాల్లో పడుతున్నాయని ఆరోపించాడు. ఇళ్ల గోడలు కూడా దెబ్బతింటున్నాయన్నారు. దీనిపై క్రషర్ యజమానిని ప్రశ్నిస్తే బ్లాస్టింగ్ తాము చేయడం లేదంటూ బుకాయిస్తున్నాడని ఆరోపించారు. గతంలో జిల్లా కలెక్టర్‌కు గ్రివెన్సు ద్వారా ఫిర్యాదు చేసామని, అయినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని తెలిపారు. క్రషర్‌ను వెంటనే నిలపివేయాలని డిమాండ్ చేసారు.





# భూపాల్‌నాయక్‌ను అడ్డుకున్న యువత



**చిన్నగూడురు, ఆగస్టు06, ప్రభాతవార్త**
మండలకేంద్రంలో రౌండ్‌టేబుల్ సమావేశానికి వచ్చిన భూపాల్‌నాయక్‌కు చేదు అనుభవం ఎదురైంది. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా నాయకుడు బొడ రమేష్‌నాయక్ మాట్లాడుతూ.. భూపాల్‌నాయక్ దుబాయ్‌లోని అబుదాబిలో హుమర్‌బి కుటుంబానికి చెందిన మూడవ సంతనానికి చెందిన వాడినని అఫిడవిట్ తయారుచేసుకొని కోర్టులను మోసం చేసి ఇండియాకు వచ్చి షేర్‌బజార్, కిసాన్‌పరివార్, ఎస్టెల్ ఆగ్రో స్టేట్ కంపెనీల పేరుతో ఆస్తులను సృష్టించి సుమారుగా వెయ్యిమంది ఇన్వెస్టర్‌లతో పెట్టుబడి పెట్టించి లక్షలు గడించాడని ఆరోపించాడు. ఇప్పుడు మహబూబాబాద్ గిరిజన పిల్లలు, డోర్నకల్ నియోజకవర్గంలో విద్యార్థుల వద్ద ఆధార్ జీరాక్స్ తీసుకొని ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసపూరిత వాగ్దానాలు చేస్తున్నాడని దీనిని మేము ఎంతమాత్రం సహించమని ఆయన హెచ్చరించారు. నియోజకవర్గంలో ఎంతోమంది మేదావులు, డాక్టర్‌లు, ఇంజనీర్‌లు ఉన్నారని మహబూబాబాద్‌నగర్ జిల్లాకు చెందిన ఇతని సేవలు మాకొద్దని తీవ్రంగా ద్వజమెత్తారు. ఇతడు మొదటి బార్యకు విడాకులు ఇవ్వకుండా రెండవ పెళ్లి చేసుకున్నాడని ఇలాంటి వ్యక్తి ప్రజలకు ఏం న్యాయం చేస్తాడని విమర్శించాడు. ఆయన వెంట యువకులు తదితరులు ఉన్నారు.

## విశ్వబ్రాహ్మణ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలు



**కమలాపూర్ ఆగష్టు6 ప్రభాతవార్త:**
కమలాపూర్ మండల కేంద్రంలో ఆదివారం విశ్వబ్రాహ్మణ గౌరవ అధ్యక్షులు విజయగిరి చంద్రసేన చారి ఆధ్వర్యంలో ప్రో: జయశంకర్ చిత్ర పటానికి పాలాభిషేకంతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రో: జయశంకర్ విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన వాడని తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఆయన కీలక పాత్ర పోషించిన సేవలు మరవ లేనివని అన్నారు. ఆయన జీవితం తెలంగాణ ప్రజలకు అనుసరనీయం, పిల్లలు యువకులు పెద్దలు ముసలి అనేతేడా లేకుండా ప్రతి ఒక్కరి తెలంగాణ సాధించాలనే కలను ప్రజల మధిలో నూరిపోసిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి విజయగిరి రవిందర్, క్యాషియర్ కన్నూరు వేణు, కన్నూరు సంపత్, శ్రీనివాస్, దుద్రోజు నాథబ్రాహ్మం, రుద్రాక్ష అమర్, తదితరులు పాల్గొన్నారు.

## వన్నాల లచ్చమ్మ పెద్దకర్మలో పాల్గొన్న బిజెపి శ్రేణులు

**చిత్రపటానకి పూలమాలలేసి నివాళుల అర్పించిన ప్రముకులు**

**వరంగల్ ఆగష్టు6 ప్రభాతవార్త:**
వర్దన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు చిన్నమ్మ వన్నాల లచ్చుమ్మ పెద్దకర్మలో వరంగల్ జిల్లా బిజెపి శ్రేణులు నాయకలు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు, వరంగల్ తూర్పు నాయకులు డా.వన్నాల వెంకట రమణ, జిల్లా ఐటి సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్, జిల్లా ఉపాధ్యాక్షులు పిట్టల కిరణ్, మోహనఛారి, వుప్పాల శ్రీనివాస్, ఒంటెల ప్రసాద్, హరి, గోవింద్ సింగ్ తదితరులు. పాల్గొన్నారు

# ఏం కొనేటట్టులేదు ఏం తినేటట్టులేదు

### ఆకాశాన్ని అంటిన నిత్యవసర కూరగాయల ధరలు
### అంగడిలో మహిళలలకు ఎదురౌతున్న నిరాశ

**భీమదేవరపల్లి ఆగస్టు6 ప్రభాతవార్త:** గతకొన్ని నెలలుగా పెరిగిన నిత్యవసర సరుకులు కూరగాయల ధరలకు రెక్కలు రావడంతో ఒక్కసారిగా వారాంత అంగడిలో సరుకుల ధరలు నింగిని తాకుతున్నాయి. మండల కేంద్రంలో ప్రతి శనివారం జరిగే ముల్కనూర్‌లో జరిగే సంతలో చుట్టూర ఉన్న 16 గ్రామాల మహిళలు కుటుంబ అవసరాల నిమిత్తం వచ్చి దినసరి సరుకులు కొనుగోలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. అన్నిరకాల కూరగాయల రేట్లు వంద రూపాయలకు పైనే ఉండడంతో మహిళలు ఏంకోనాలో ఏం తినాలో అర్దం కావడం లేదని వాపోతున్నారు. టమాట ధర 200లకు చేరడంతో తామేం తక్కువ తిన్నామా అన్నట్లు ఆలుగడ్డ, బెండకాయ, దొండకాయ, భీరకాయ, పచ్చి మిర్చి, కొత్తిమీర, వందకు పైమాటగానే నడుస్తుంది. మండల పరిదిలోని గ్రామాల ప్రజలు మధ్యతరగతి కుటుంబానికి చెందిన వారు కావడంతో అధికంగా ఆ సంతమీదనే ఆధారపడంతో వారం రాగానే సంతకు రావాలంటే భయానక వాతావరణం చోటు చేసుకుంటుందని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా కూడా కూరగాయల ధరలు పెరగడానికి మరో కారణం అయ్యిందని ఇలాగే కొనసాగితే వారాంతం కుటుంబ భారం మోయాలంటే ప్రత్యమ్నాయ మార్గాలు కనబడక పోయేసరికి భాధాకరంగా భారంగా ఉందని అంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా నిత్యవసర, కూరగాయల ధరలు ఉందేలా చూడాలని వేడుకుంటున్నారు.





## బిజెపి హయాంలోనే బారత్ రైల్వేకు మహార్ధశ

### 508 రైల్వేస్టేషన్ల పునరాభివృద్ధికి శంఖుస్థాపన
### వర్చువల్‌గా ప్రారంభించిన దేశప్రధాని నరేంద్రమోదీ
### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

**వరంగల్ ఆగస్టు6 ప్రభాతవార్త:** అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశంలోని 508 భారత్‌రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధికి దేశప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా శంఖుస్థాన చేశారు. ఆదివారం శంఖుస్థాపన వీడియో కాన్ఫరెన్స్ లైవ్ కార్యక్రమంను కరీంనగర్ రైల్వేస్టేషన్‌లో రైల్వే సిబ్బందితో పాటు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ బాబుతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంధ్ర ప్రభుత్వం చేపట్టిన రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధిలో తెలంగాణకు సంబందించిన 39 రైల్వే స్టేషన్లు మొదటి విడుతగా రెండవ విడుతగా 21 రైల్వే స్టేషన్లను ఆధునీకిరించ నున్నట్లు తెలిపారు. దేశంలోని రైల్వే అభివృద్ధికి పనరాభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందని అందుకే ఈ ప్రాజెక్ట్ కోసం కేంద్ర ప్రభుత్వం 24,470కోట్లు కెటాయించిందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌తో దేశంలోని రైల్వే శాఖ రూపు రేఖలు మారనున్నాయని ఇప్పటికే గరీభ్ రథ్, వందే బారత్ లాంటి అనేక ఆధినిక రైల్లను కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చిందని గుర్తు చేశారు.



# పాతహామీలు పక్కనపెట్టి కొత్త హామీలా..

### మాయమాటలు చెప్పడంలో కెసిఆర్ దిట్ట
### కెసిఆర్‌కంటే పగటి వేశగాల్లు చాలా బెట్టర్
### కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి



**భీమదేవరపల్లి ఆగస్టు6 ప్రభాతవార్త:** పాతహామీలు పక్కనపెట్టి కొత్తగా హామీల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి కెసిఆర్ ప్రభుత్వం కొత్తగా వేశాలు వేస్తుందని గ్రామాల నుండి రాష్ట్రాల వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దర్మారం గ్రామం గోవర్ధనగిరి తండిలో నిర్వహించిన పల్లెపల్లెకు ప్రవీణన్న గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తానని ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ప్రభుత్వం పాత పథకాలు పాతరపెట్టి కొత్త హామీలతో తెలంగాణ ప్రజలను సరికొత్తగా మోసం చేయడానికి వస్తుందని అన్నారు. చిన్న చిన్న పల్లెలె తండాలు కాంగ్రెస్ హాయాంలోనే అభివృద్ధి చెందాయని బిఆర్ఎస్ గ్రామాలకు రోడ్లు మంచినీటి సౌర్యం కల్పించడంలో విఫలం అయ్యిందని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధీ ఉంటే గ్రామాలను అభివృద్ది చేసి చూపించాలని ఈ సారి మరిచిపోయి కూడా బిఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపిస్తే మనగోతిని మనతోనే తీపిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేతిరి లక్ష్మారెడ్డి, చిట్టెంపల్లి అయిలయ్య, పిడిశెట్టి కనకయ్య, మంగ రాంచంద్రం, అదరి రవి, యువజన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ సెక్రెటరి పోచంపల్లి రాజిరెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ గౌడ్, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, దబ్బా శంకర్, గుడికందుల రాజు కార్యకర్తలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రో: జయశంకర్ జయంతి వేడుకలు

**వేలేరు ఆగస్టు6 ప్రభాతవార్త:** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రో: జయశంకరర్ జయంతి వేడుకలను పీచర గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షులు పోలు తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మేక రవిందర్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రో:జయశంకర్ జీవితం తెలంగాణ ప్రజలకు అనుసరనీయం, పిల్లలు యువకులు పెద్దలు ముసలి అనేతేడా లేకుండా ప్రతి ఒక్కరి తెలంగాణ సాధించాలనే కలను ప్రజల మదిలో నూరిపోసిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కనకరాజు, లత, మాజీసర్పంచ్ ఏలూరు వీరయ్య, మాజీ ఎంపిటిసి సూరం రవిందర్, మారబోయిన రాజు, కొలిపపాక వెంకటేశ్, ఎండి ఆరీఫ్, ఫీల్డ్ అసిస్టెంట్ గాలి పరమేశ్వర్, చందర్రావు, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.






## ప్రొ.జయశంకర్ జయంతి వేడుకలు



**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రొ.జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఎంపిపి మచ్చ అనసూర్య, వైస్ ఎంపిపి చందా కుమారస్వామి,ఎంపిడివో రాజేంద్రప్రసాద్, ఎంపిటిసిలు అప్పం చేరాలు,మేకల సతీష్ మరియు బీఆర్ఎస్ మండల అద్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి,ప్రధానకార్యదర్శి గణపతిరెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం

### అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



**కమలాపూర్ ఆగస్టు6 ప్రభాతవార్త:** కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన కడవంశీ సారయ్య మృతి చెందిన విషయం తెలసుకుని మండల బిఆర్ఎస్ నాయకులు స్వర్గం రవి, నాయిని తిరుపతి రావు, 15వేల నగదు ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్, కో ఆప్షన్ సభ్యులు చోటామియా, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు జక్కుల రాజు, మూడవ వార్డు సభ్యులు పుల్ల హేమంత్ కుమార్, మాజీ ఎంపిటిసి బండారి సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ తూర్పాటి పైడి, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మొండెద్దుల రాజమౌళి, కనువుల రాంచందర్, యూత్ అధ్యక్షులు మారెళ్ల రఘు, తూర్పాటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలి

### వంగర ఎస్సై వెంకటేశ్వర్లు

**భీమదేవరపల్లి ఆగస్టు6 ప్రభాతవార్త:** వాహనదారులు వాహనాలు నడిపే క్రమంలో ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలని వంగర ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనికీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సులు, వాహనానికి సంబంధించి పత్రాలు తప్పకుండా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ మధ్య కాలంలో వాహనదారుడు నంబర్ ప్లేట్ కనబడకుండా ప్లేటును వంచడం మాస్క్ తగిలించడం నెంబరు కనబడకుండా చేయడం నెంబర్ ప్లేట్ లేకపోవడం నకిలి నెంబర్ వేయించు కోవడం పలు రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని అలా చేస్తే ఆర్టీవో చట్టం ప్రకారం చీటింగ్ కేసులు నమోదు చేయాల్సి వస్తుందని తెలిపారు. ఎక్కువ శాతం లైసెన్సులు లేకుండా మధ్యం సేవించి పట్టుబడుతున్నారని అందులో మైనర్లు ఎక్కువగా ఉంటున్నారని మైనర్ల విషయంలో వారి తల్లిదండ్రులను లేదా వాహనదారులను బాధ్యులను చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉస్సైతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# సోమన, పోతనల చరిత్ర ఘనమైనది



**ప్రభాతవార్త, ఆగస్టు 06, పాలకుర్తి:**
పాల్కురికి సోమనాథుడు, బమ్మెర పోతన మాత్యుడి చరిత్రలు ఘనమైనవని వారు నడయాడిన నేలను సందర్శించడం గొప్ప అనుభూతి అని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, ప్రముఖ సాహితీవేత్త లింగపల్లి రామచంద్రలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సాహితీ గౌతమి కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సాహితీ స్నేహయాత్ర-2 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ సాహితీ గౌతమి నిర్వహణలో ఒక చారిత్రాత్మకమైన సాహితీ యాత్రను కరీంనగర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాంతాలైన పెద్దపల్లి, జగిత్యాల నుండి ఇంత పెద్ద మొత్తంలో సాహిత్యకారులు పాలకుర్తిని, బమ్మెరను సందర్శించడం ఒక చారిత్రాత్మక సందర్భమన్నారు. అనంతరం శ్యాం ప్రసాద్ కరీంనగర్ నుండి పెద్దపల్లి అదనపు కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంలో వారితో ఉన్న అనుబంధాన్ని అక్షరీకరించి అచ్చు వేసిన భోజరాయలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. బొమ్మెర, పాలకుర్తి గ్రామ సందర్శనకు కరీంనగర్, ఉమ్మడి జిల్లా నుండి సుమారు 200ల మంది కవులు, రచయితలు, సాహిత్య అభిమానులు పాలకుర్తిని సందర్శించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు లక్ష్మయ్య, హరిదాసు, దేవేందర్, నవనీత రావు, బసవేశ్వర్, గంగాధర్, దేవాలయ ట్రస్ట్ మెంబర్ నరసింహారెడ్డి, దేవాలయ కమిటి సూపరిండెంట్ వెంకటయ్య, సోమయ్య, గోపాలకృష్ణ, రవీంద్ర, నిర్మల రాణి, సరసిజ, వాసు, సుజాత వెంకటేశ్వర్లు, ప్రభాకర్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకపోతే బీజేపీని చిత్తుగా ఓడిస్తాం

### ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



**ప్రభాతవార్త, ఆగస్టు 06, స్టేషన్‌ఘనపూర్:**
ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకపోతే బీజేపీని చిత్తుగా ఓడిస్తామని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హెచ్చరించారు. ఆదివారం ఎస్సీ వర్గీకరణ కోసం హైధరాబాద్‌లో జరిగే విశ్వరూప మహాసభకు డివిజన్ కేంద్రంలోని కేఆర్ గార్డెన్‌లో బొట్ల మహేష్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశానికి మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజం ˇయ్యారు. ముందుగా గద్దర్‌కు నివాళులు అర్పించి మాట్లాడుతూ గద్దర్ స్థాయి ఎవరెస్టు శిఖరంలాంటిదని, ఆయన పాట సమాజంలో అన్యాయాన్ని ఎదిరించిందన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్దత కోసం మరో పోరాటానికి ఈనెల చివరి వారంలో హైధరాబాద్‌లో మాదిగల విశ్వరూప మహాసభ జరుగనుందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలన్నారు. మాదిగ బిడ్డలకు మేలు జరగాలంటే, వారి జీవితాల్లో వెలుగులు రావాలంటే వర్గీకరణ బిల్లు పెట్టాలన్నారు. వర్గీకరణ బిల్లు పెట్టకపోతే బీజేపీని చిత్తుగా ఓడిస్తామన్నారు. ఎస్సీ వర్గంలో ఉంటూ ఎమ్మెల్యే సీటు కొరకు ఒకరినొకరు అవమాని ంచుకునే నీచ సంస్కృతి స్టేషన్‌ఘను ˇపూర్ నియోజకవర్గంలోనే ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంఎస్‌ఎఫ్ జిల్లా ఇంచార్జి మరిపెడి శ్యామ్, కో ఇంచార్జి బుంజూరు విజయ్, ఎంఆర్‌పీఎస్ జిల్లా ఇంచార్జి పైసా రాజశేఖర్, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు కొయ్యడ మల్లేష్, ఘనపూర్ ఇంచార్జి గోవిందు ఇసాక్, సందెన రవీందర్, నలిమేల నాగరాజు, మంద శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పేగు బంధం కన్నా స్నేహబంధం గొప్పది



**ప్రభాతవార్త, ఆగస్టు 06, బచ్చన్నపేట:**
పేగు బంధం కన్నా స్నేహబంధం గొప్పదని కాంగ్రెస్‌పార్టి పట్టణ అధ్యక్షులు కోడూరి మహాత్మాచారి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో స్నేహితుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తులు లేనివారు కాదు పేదవారు, ఆపదలో ఆదుకునే స్నేహితులు లేనివారు నిజమైన పేదవారన్నారు. ప్రతి వ్యక్తికి జీవితంలో స్నేహబంధం ప్రత్యేకమైనదన్నారు. కుల,మత బేధం చూడనిది, పేద, ధనిక బేధం లేనిది, బంధుత్వం కన్నా గొప్పది స్నేహమన్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా తమ స్నేహితులందరికీ వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రపు బాలరాజు, సందెల బాల సిద్దులు, చిలుముల విజయభాస్కర్, యాకూబ్, పలువురు స్నేహితులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**ప్రభాతవార్త, ఆగస్టు 06, స్టేషన్‌ఘనపూర్ :**
ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం ప్రిన్సిపల్ కాళహస్తి ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరాయి పాలన నుంచి స్వేచ్ఛ పరమైన తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజలలో స్పూర్తిని రగిలించిన వైతాళికుడు జయశంకర్ సార్ అన్నారు. ఆయన 1969 తొలిదశ తెలంగాణ ఉదనయమంలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. విద్యార్థులు ఆయనను స్పూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది ఉమారాణి, తిరుపతి, కిష్టయ్య, ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్‌సార్ జయంతి వేడుకలు



**ప్రభాతవార్త, ఆగస్టు 06, రఘునాథపల్లి:**
తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు బీఆర్ఎస్ మండల పార్టి అధ్యక్షుడు వారాల రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం మండల పార్టి కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గవ్వాని నాగేశ్వర రావు, జాఫర్‌గూడెం గ్రామ సర్పంచ్ సునీత రాజు, ఇబ్రహీంపూర్ గ్రామశాఖ అధ్యక్షులు గన్నోజు మధు, మండల యూత్ ఉపాధ్యక్షులు శగ నాగేష్, వెల్ది మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, మండల బీసీ నాయకులు శంకర్, అంజయ్య, విష్ణు, సోమయ్య, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రభాతవార్త, ఆగస్టు 06, పాలకుర్తి:**
మండలంలోని వల్మిడి గ్రామానికి చెందిన 10వ తరగతి చదువుకున్న తోటి మిత్రుడు మోకాటి సోమయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించగా తోటి మిత్రులు కలిసి ఆ కుటుంబానికి ఆదివారం రూ.55వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు తోటి స్నేహితులు మాట్లాడుతూ 1996-97 సంవత్సరంలో ముత్తారంలోని ఉన్నత పాఠశాలలో చదువుకున్నామని, తోటి మిత్రుని మరణం తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు పూజారి సమ్మయ్య, సురేష్ చంద్ర, ఉపేందర్, ఎండీ ఇస్మాయిల్, గర్వందుల మల్లేష్, కుమార్, సుధాకర్, శ్రీనివాస్, యాకయ్య, చింతకింది ఉపేందర్, మహేందర్, సంతోష్, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్, రాములు, నీరటి చంద్రయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. త



# జనగామ వార్త

## సుశ్రుత, దేవర్షల త్యాగాన్ని ఎత్తిపడుదాం



**ప్రభాతవార్త, ఆగస్టు 06, పాలకుర్తి:**
చుండూరును స్మరించుకుంటూ సుశ్రుత, దేవర్షల త్యాగాలను ఎత్తిపడుదామని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం మండలంలోని గూడూరు ˇగ్రామంలో కారంచేడు దళిత మృత వీరుల సంస్మరణ సభ, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో సుశ్రుత, దేవార్షల సంతాప సభ జరిగింది. ఈ సభకు జిల్లా కన్వీనర్ గుండె పమ్రోద్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా అఖిల భారత కన్వీనర్ బండారి లక్ష్మయ్య, వక్తలుగా రాష్ట్ర అధ్యక్షులు జి రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె చక్రవర్తి, సుశ్రుత తల్లి కందిక కోమల, సైదమ్మ, గడ్డం శరత్, గోవిందు, ఎర్ర మోహనకృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ గూడూరు గ్రామానికి చెందిన మాచర్ల రమేష్ కులాంతర ప్రేమ వివాహం చేసుకోగా సుశ్రుత, దేవర్సలను రమేష్ కట్టుకున్న భార్య, కన్నబిడ్డలని చూడకుండా అత్యంత దారుణంగా చంపి కాల్చి చూడిద చేశాడన్నారు. ఈ కేసులో హంతకుడు మాచర్ల రమేష్‌పై నేరం నిరూపించబడి రెండు నేరాలకు అతనికి రెండు యావజ్జీవ కారాగార శిక్షలు విధించబడ్డాయన్నారు. కారంచేడు, చుండూరు దళిత మృతవీరుల త్యాగాల వెలుగులో తలెత్తిన స్వయం గౌరవాన్ని నిలబెట్టి పోరాడి నిలిచారన్నారు.

## వరద బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణి



**ప్రభాతవార్త, ఆగస్టు 06, కొడకండ్ల:**
మండల కేంద్రం నుండి బెస్ట్‌ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఆదివారం పెద్దపూడి ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో మేడారంలో 100 మంది వరద బాధితులకు నిత్యావసర వస్తువులు, దుప్పట్లు, టవల్స్ పంపిణీ చేశారు. మండల, గ్రామ ప్రజలు, బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ భ్యులు, కార్యవర్గం మేడారంలో ఉన్న పరిస్థితుల్ని టీవీల ద్వారా చూసి చలించిపోయి వారికి దుప్పట్లు, లుంగీలు, టవల్స్, కొత్తచీరలు పంపించారు. ఈ బృహత్తర కార్యక్రమానికి సహకరించిన అందరికీ బెస్ట్‌ఫ్రెండ్స్ సొసైటీ వారు 2002-03 పదవ తరగతి మిత్రులకు ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీ మెంబర్ పసునూరి అరుణ్‌గోపాల్, ఉపాధ్యక్షులు నరేష్, శ్రీను, అశోక్, సంధ్య, రమేష్, మమత, సతీష్, సౌజన్య, అరుణ్‌గోపాల్, రవి, అక్బర్,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ ఆశయాలను కొనసాగించాలి

**ప్రభాతవార్త, ఆగస్టు 06, స్టేషన్‌ఘనపూర్ :**
ప్రజాయుద్ద నౌక గద్దర్ మృతి తెలుగు ప్రజలకు తీరనిలోటని డా. బాబు జగ్జీవన్‌రామ్ అభివృద్ధి సేవాసంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కలకోల యాదగిరి అన్నారు. ప్రజాగాయకుడు గద్దర్ మృతి పట్ల ఆదివారం యాదగిరి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన పాటలతోనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. ఆయన పాటలతో నిత్యం ప్రజల గుండెల్లో గద్దరన్న బతికే ఉంటాడని, ఆయన ఆశయాలను కొనసాగించాలని యాదగిరి కోరారు.

# ఆహా.. జుమిడి ఆర్ట్స్

**శ్రీనివాస్ పెన్సిల్ పడితే అద్భుతాలే**

**పెన్సిల్ అతని నేస్తం...**

**తన కళా నైపుణ్యంతో ఆకట్టుకునే చిత్రాలను గీస్తున్న కళాకారుడు**

**గురువు లేకుండానే పెన్సిల్ ఆర్ట్స్‌లో రాణింపు**

**చూపరులను ఆకట్టుకుంటున్న చిత్రాలు**

**'ఆహా ఏమీ చిత్రలేఖం' అంటూ పలువురు ప్రశంసలు**


**పెన్సిల్ ఆర్ట్స్‌లో రాణిస్తున్న చింతగూడ గ్రామ యువకుడు**















**కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :**



లలిత కళల్లో ఒకటి చిత్రలేఖనం... కళల లోకంలో ఒక కళ చిత్రలేఖనం.. చిత్రలేఖనం ఊహకి రూపాన్ని ఇచ్చే ఒక చక్కని సాధనం.. పెన్సిల్ చేతపట్టుకొని ఒక ఆకారాన్ని పేపర్‌పై ఆవిష్కరించడం ఎంతో కష్టం.. ఉన్నది ఉన్నట్లు అందంగా ఆకట్టుకునేలా ఒక తెల్లకాగితంపై గీకాలంటే చాలా ప్రతిభ ఉండాలి... ఆ ప్రతిభకు అద్భుతం అనే పదం కూడా చిన్నబోతుంది... ఇలాంటి గొప్ప కళా ప్రతిభ ఉన్న యువ కళాకారుడు కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన జుమిడి శ్రీనివాస్. పెన్సిల్ ఇతని నేస్తం ఇతను కళ్లతో చూసి పెన్సిల్‌తో అచ్చుగుద్దినట్లు చిత్రాలను గీసేస్తున్నాడు. చిన్నప్పటి నుండి చిత్రలేఖనంపై ఉన్న ఆసక్తితో పాఠశాలలో చదివేటప్పుడు సాంఘీక శాస్త్రంలోని భారతదేశ చిత్రపటం. సామాణ్య శాస్త్రంలోని హృదయ చిత్రపటం క్కగా గీయడం చూసి పాఠశాల ఉపాధ్యాయులు మెచ్చుకొని వెన్నుతట్టి ప్రోత్సహించడం, ఇంట్లో ఖాళీ సమయాల్లో కూడా చిన్న చిన్న చిత్రాలు గీస్తూ ఉండడం చూసి కుటుంబ సభ్యులు కూడా మెచ్చుకోవడంతో పాటు స్నేహితుల ప్రోత్సాహంతో చిత్రలేఖనంపై ఆకస్తి పెంచుకున్నట్లు శ్రీనివాస్ చెబుతున్నాడు.

శ్రీనివాస్ కుంచె(పెన్సిల్) నుండి జాలువారిన చిత్రాలలో సినిమా రంగానికి , రాజకీయరంగానికి చెందిన పలువురు ప్రముఖులు ఉన్నారు. పెన్సిల్ సహాయంతో గీచిన ప్రముఖుల చిత్రాలు ఔరా అనిపించు కుంటున్నాయి. శ్రీనివాస్ తన మనసులోని భావాల ద్వారా విభిన్న రీతిలో ఉన్న ప్రముఖుల చిత్రాలను గీస్తున్నాడు. సినీ హీరోలు రామ్, సూర్య, రామ్‌చరణ్ చిత్రాలను ఉన్నది ఉన్నట్లుగా గీశాడు. ఎవరి వద్ద శిక్షణ పొందకుండా తనంటత తానే స్వతహాగా నేర్చుకుని పెన్సిల్ ఆర్ట్స్‌లో రాణిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నాడు. ఈ యువకుడు చదువుతన్న సమయంలో చిన్న చిన్న చిత్రాలను పెన్సిల్ సహాయంతో చిత్రాలను గీస్తూ పెన్సిల్ ఆర్ట్స్‌పై మక్కువ పెంచుకున్నాడు. తాను వేసిన పెన్సిల్ చిత్రాలు వాట్సాప్, ఇన్‌స్ట్రాగ్రామ్, ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేయడంతో తనలోని టాలెంట్ వెలుగు చూసింది. ఎవరి వద్ద శిక్షణ పొందకుండా పెన్సిల్ సహాయంతో పేపర్‌పైన ఆర్ట్స్ వేయడం నేర్చుకున్నాడు.





### శ్రీనివాస్ గీచిన చిత్రాలలో కొన్ని ప్రసంసలు పొందిన చిత్రాలు..

శ్రీనివాస్ కుంచె నుండి జాలు వారిన చిత్రాలలో ప్రశంసలు పొందిన చిత్రాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ( భాతర రాజ్యాంగ నిర్మాత), ద్రౌపతి ముర్మ (భారత రాష్ట్రపతి), కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి). కోనేరు కోనప్ప ( సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే)లతో పాటు సినీ హీరోలు రామ్, సూర్య, రామ్‌చరణ్ చిత్రాలను ఉన్నాయి. పై చిత్రాలను పెన్సిల్ సహాయంతో ఉన్నది ఉన్నట్లు గీసి ప్రశంసలు అందకుంటున్నాడు. ఈ బొమ్మలను సామాజిక మాధ్యమాలు వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగామ్, యూటూబ్‌లలో అప్‌లోడ్ చేయడంతో ఆకట్టుకుంటున్నాయి. ఇంత అద్భుతంగా పెన్సిల్ సహాయంతో ఉన్నది ఉన్నట్లుగా అచ్చుగుద్దినట్లు చిత్రాలు గీస్తున్న జుమిడి శ్రీనివాస్‌ను ప్రశంసిస్తున్నారు. పెన్సిల్ ఆర్ట్స్‌లో రాణిస్తున్న చింతగూడ గ్రామానికి చెందిన ఈ యువకుడిని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు ప్రశంసిస్తూ భవిష్యత్‌లో ఆర్ట్స్‌లో మరింత రాణించాలని ఆకాక్షిస్తున్నారు.

**భవిష్యత్తులో మరిన్ని గొప్ప చిత్రాలు గీయాలన్నదే లక్ష్యం : జుమిడి శ్రీనివాస్, పెన్సిల్ ఆర్ట్స్ కళాకారుడు, చింతగూడ**

చిత్రలేఖనం అంటే నాకు చాలా ఇష్టం. ప్రతీ మణిసిలో ఏదో ఓ కళ దాగి ఉంటుంది. దానిని గుర్తించి ప్రయ్నతం మొదలు పెట్టి ఆచరణలో పెడితే అద్భుతాలు చేయవచ్చు. నాకు చిన్నప్పటి నుండి చిత్రలేఖనంపై ఆకస్త ఉండేది. ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, స్నేహితుల ప్రోత్సామంతో నాలో మరింత ఆకస్తి పెరిగింది. చిత్రలేఖనంలో మరిన్ని మెలుకువలు నేర్చుకొని భవిష్యత్తులో మరిన్ని గొప్ప గొప్ప చిత్రాలు గీసి మా చింతగూడ గ్రామస్థులకు, కుటుంబ సభ్యుల ప్రశంసలు పొందాలన్నదే నా లక్ష్యం.

## మేరా మిట్టి మేర దేశ్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బీజేపీ నేతలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

మేరా మిట్టి మేర దేశ్ కార్యక్రమం వర్క్‌షాప్‌లో నిర్మల్ జిల్లా బీజేపీ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీధర్, రమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత



**కడెం, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మాసాయిపేట్ గ్రామానికి చెందిన నారి భీమన్న మతిస్థిమితం లేకుండా జీవిస్తూ ఉండేవాడు. అయితే గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆయన ఉంటున్న ఇళ్లు పూర్తిగా కూలిపోవడంతో ఉండడానికి ఇబ్బందులు పడేవాడు. ఇది గమనించిన స్థానిక సామాజిక కార్యకర్త ముంజ ప్రసాద్ తనవంతు సహాయంగా ఇళ్లపై కప్పడానికి తగు జాగ్రత్తలు చేయించారు. అధికారులు స్పందించి నారి భీమన్నకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్య చూపాలని గ్రామ ప్రజలు అన్నారు.

## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు

**ముధోల్, ప్రభాతవార్త :**

ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముధోల్ మండలం గ్రామీణ వైద్యుల సంఘం, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంఘం అధ్యక్షుడు డా.చాత రాజు, దుర్గా ప్రసాద్ ముధోల్ మండల గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.



# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**గణపురం, ఆగష్టు 6, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్ఐ మచ్చ సాంభమూర్తి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పోలీస్‌స్టేషన్ సిబ్బంది రాజేందర్, రమేష్, సందీప్, స్వాతి, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

**గ్రామపంచాయతీ కార్యాలయంలో..**

జయశంకర్ జయంతిని నిర్వహించుకొని గణపురం సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్, ముదిరాజ్ మహసభ మండల అధ్యక్షుడు బోయిని సాంభయ్య ముదిరాజ్, యూత్ నాయకులు దివి వంశీ నాయకుడు, వాజిత్, సాయిరాం, అభి, గౌతమ్, సందీప్, సోషల్ మీడియా కన్వీనర్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు

**-టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్**



**టేకుమట్ల, ఆగస్టు 06, ప్రభాతవార్త**

వాహనదారులు మద్యవ సేవించి వాహనాలు నడిపితే చట్టం పరిధిలో శిక్షలు తప్పవని టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్‌తో పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహన దారులు డ్రైవింగ్ లైసెన్స్, వాహనాలకు సంబంధించిన పత్రాలు అన్ని కలిగి ఉండాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి వాడాలని, సామార్థ్యానాకి మించి ప్రయాణికులను తరలించరాదని, నిబంధనలు అతిక్రమిస్తే ఖఠిన చర్యలు తప్పవని ఎస్సై గట్ల సుధాకర్ అన్నారు. ఈ తనఖీలలో ఏఎస్ఐ అమరేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, కానిస్టేబుల్ సుమన్, హోంగార్డు రాజయ్య తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా భారత జాగృతి ఆవిర్భావ వేడుకలు

**-జెండానవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి**



**భూపాలపల్లి, ఆగష్టు 6, ప్రభాతవార్త**

జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆదివారం భారత జాగృతి ఆవిఆర్భావ వేడుకలను జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గణేష్ చౌక్ నుండి జయశంకర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అక్కడనుండి అంబేద్కర్ స్టేర్‌లో జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జాగృతి నాయకులు చీకటి గణేష్, చిన్నం కిరణ్, కొయ్యడ కుమార స్వామి, నాంపల్లి రమాదేవి, గాజుల అరుణ్, వినయ్ కుమార్, మనోజ్ కుమార్, వంశీ, నరేష్, శ్రీనాథ్, సాయు కుమార్, రాజ్ కుమార్, తోండ్ల గణేష్, సాకేత్, సంజు తదితరులు పాల్గొన్నారు.

# చైన్‌పాకలో జీఎస్సార్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ



**చిట్యాల, ఆగష్టు 6, ప్రభాతవార్త**

మండలంలోని చైన్‌పాక గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన బాధిత కుటుంబాలకు టిపీసీసీ సభ్యుడు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ గండ్ర సత్యనారాయణ రావు ఆదివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, గణపురం మండల ఎంపిపి కావటి రజిత-రవీందర్, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, మండల ముఖ్య నాయకులు కంకణాల శంకర్, పోల్సాని కరుణాకర్, అలుగువెల్లి రమణా రెడ్డి, అలుగువెల్లి వెంకట్ రెడ్డి, మంత మనోహర్, దారకొండ నాగరాజు, కంచర్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మృతుడికి కుటుంబానికి జిఎస్ఆర్ పరామర్శ



**చిట్యాల, ఆగష్టు 6, ప్రభాతవార్త**

టేకుమట్ల మండలం రాఘవరెడ్డిపేట గ్రామానికి చెందిన బొల్లెపల్లి కొమురయ్య చలివాగు దాటుతుండగా వాగు ఉధృతికి గల్లంతై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిపిసీసీ సభ్యుడు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు కొమురయ్య కుటుంబ సభ్యులను పరామర్శించాడు. ఆర్అండ్‌బి అధికారులపై చర్యలు తీసుకొని కొమురయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వారివెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## భూపాలపల్లి ఎస్ఐ-2గా జి.సంధ్యారాణి బాధ్యతల స్వీకరణ

**భూపాలపల్లి, ఆగష్టు 6, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఎస్ఐ-2గా గుండేటి సంధ్యారాణి ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇంతకముందు ఎస్ఐ-2గా విధులు నిర్వహించిన ప్రశాంత్ ములుగు జిల్లాకు బదిలీ కావడంతో ఆస్థానంలో సంధ్యారాణి రామగుండం కమీషనరేట్ నుండి భూపాలపల్లి పిఎస్‌కు బదిలీపై వచ్చారు. నూతనంగా ఎస్ఐ బాధ్యతలు స్వీకరించిన సంధ్యా రాణి ఆదివారం పోలీసు ఉన్నతాధజకారులను మార్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. నూతన ఎస్ఐ సంధ్యారాణి ఇంతకముందు మంచిర్యాల మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించారు.

## మోరంచపల్లి వరద బాధితులకు అండగా ఏపిజివిబి



**భూపాలపల్లి రూరల్, ఆగష్టు 6, ప్రభాతవార్త**

మోరంచపల్లి వరద బాధితులకు అండగా ఏపిజివిబి భూపాలపల్లి బ్రాంచ్ అండగా నిలిచింది. వరదల్లో నష్టపోయిన బాధిత కుటుంబాలను భూపాలపల్లి బ్రాంచ్ సిబ్బంది పరామర్శించి ఓదార్చారు. ఈమేరకు వారు బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందజేసి తమ ఊదారతను చాటుకున్నారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ బి.అన్వేష్, ఫీల్డ్ ఆఫీసర్ ఎల్.రాజునాయక్, క్యాషియర్‌లు యం.వెంకటేషం, జి.అనిల్, అకౌంటెంట్ ఎస్.కౌసిక్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన కేసీఆర్

-రైతులను అప్పుల ఊబిలోకి నెట్టివేసిన రాష్ట్రప్రభుత్వం

-కేంద్ర మాజీమంత్రి బలరాంనాయక్

మహబూబాబాద్, ఆగస్టు06, ప్రభాతవార్త



రైతే రాజు అని చెప్పుకునే సిఎం కేసీఆర్ రుణమాఫీ పేరుతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు 2018కి ముందు రుణం తీసుకున్న వారికి మాఫి అని చెప్పి రైతులను నట్టేట ముంచేశాడని కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ ఒక ప్రకటన ద్వారా తీవ్రస్థాయిలో విమర్శించాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిఎం రుణం మాఫీ చేస్తాడని రైతులందరు రుణాలు తీసుకుకొని అప్పుల ఊబిలో కూరుకపోయారని ధ్వజమెత్తారు. 2018తర్వాత రుణం తీసుకున్న వారు రైతులు కాదా అని తీవ్ర స్వరంతో ప్రశ్నించాడు. నిత్యం రుణమాఫీతో రైతులను మభ్యపెడుతూ పాలాభిషేకాలు చేయించుకోవడమే సరిపోతుంది కాని ఇప్పటి వరకు రైతురుణం మాఫీ చేయాలని బ్యాంకులకు చెప్పిన దాఖలాలు లేవన్నారు. రైతులు తీసుకున్న రుణం నాలుగేండ్లకు రెండింతలు అయిందని దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు కూడా తెలంగాణ రాష్ట్రంలో అంతంత మాత్రంగానే వేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు. ఇప్పటికే మహబూబాబాద్ జిల్లాలో ఇటీవల కురిసిన వర్షానికి వరద తెచ్చిన నష్టానికి పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. వాగులు, చెరవుల సమీపంలో ఉన్న పంటపొలాల్లో మేటలు కట్టి వ్యవసాయానికి వీలులేకుండా పోయిందని వాటిని తొలగించి వ్యవసాయానికి అనుగుణంగా తయారు చేయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇల్లు కూలిపోయిన వారికి వెంటనే నూతన గృహాలు నిర్మించి ఇవ్వాలని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ ఒక్కొ కుటుంబంలో ఎన్ని లక్షలు ఉన్నా ఏకకాలంలో మాఫీచేసిన ఘనత కాంగ్రెస్‌పార్టీకే దక్కిందన్నారు. అదేవిధంగా రాబోయే మన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏక కాలంలో రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు. గత నాలుగున్నర ఏండ్లుగా రుణమాఫీ గురించి మాట్లాడని సిఎం కేసీఆర్ ఎన్నికల సమీపిస్తున్న వేళ రైతులపై కపట ప్రేమ చూపించి మళ్లీ గద్దెనెక్కాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఇదంతా తెలంగాణ ప్రజానీకం గమనిస్తుందని రాబోయే ఎన్నికల్లో రైతులు, ప్రజలు ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# మహబూబాబాద్ స్టేషన్ భారత్ అమృత్‌స్టేషన్‌గా అభివృద్ధి

మహబూబాబాద్, ఆగస్టు06, ప్రభాతవార్త

దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడి మహబూబాబాద్ రేల్వేస్టేషన్‌ను భారత్ అమృత్‌స్టేషన్‌గా అభివృద్ధి చేయడం కోసం ఆదివారం వర్చ్యువల్ ద్వారా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచంద్రరావు అధ్యక్షతన బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్‌నాయక్ సారథ్యంలో మోడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం హుస్సేన్‌నాయక్ మాట్లాడుతూ.. 39.7కోట్లతో



మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌ను భారత్ అమృత్ స్టేషన్‌గా అభివృద్ధి చేయడం హర్షదాయకమన్నారు. రైల్వే వ్యవస్థను భారత ప్రభుత్వం అనేక రకాలుగా అభివృద్ధి చేస్తుందని అందులో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా ప్రధాని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారన్నారు. కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను రాష్ట్రప్రభుత్వం కాలరాస్తుందని దుయ్యబట్టారు. కేంద్రం ప్రవేశపెట్టే పథకాలకు రాష్ట్రప్రభుత్వం తమ పోటోలను పెట్టుకొని పబ్బం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజవర్దన్‌రెడ్డి, రాచకొండ కొమురయ్య, సోమయ్య, కట్ట సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలను కొనసాగించాలి

మహబూబాబాద్, ఆగస్టు06, ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య పోరాటంలో అమరత్వం పొందిన అమరవీరుల త్యాగాలను, ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకరావాలని తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాపర్తి యాదగిరి కోరారు. ఆదివారం స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయం ఆవరణలో మహాత్మగాంధీ విగ్రహం ఎదుట దేశవ్యాప్త పిలుపులో భాగంగా ప్రతి మొదటి ఆదివారం ఉదయం 10గంటల 10నిమిషాలకు అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలు చల్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంకోసం ప్రాణాలర్పించిన దేశభక్తులందరికి గుర్తుచేసుకుంటూ వారి ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకరవాలన్నారు. ఈ



కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రతినిధి సింగు రమేష్, లీగల్ అడ్వైజర్ రవీంద్రగుప్తా, ప్రేమ్‌చంద్‌వ్యాస్, వారసులు చిదిరాల శరత్, ముత్తిలింగం, డాక్టర్ బొడ్ల మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్‌మృతితో మూగబోయిన యావత్ ప్రజాగళం

మహబూబాబాద్, ప్రభాతవార్త

ప్రజాకవి గద్దర్ మరణించడంతో యావత్ ప్రజాగళం మూగబోయినట్లైందని ఎమ్మార్పిఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండ్ర ఎల్లయ్య అన్నారు. ఆదివారం గద్దర్ మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నత చదువులు చదివి ఉద్యోగంలో చేరి ప్రజా సమస్యల పోరాటాంకై ఉద్యోగాన్ని ఒదిలి ఉద్యమబాట పట్టాడన్నారు. గద్దర్ మృతి యావత్ దళిత సమాజానికి, అనగారిణ వర్గాలకు తీరని లోటన్నారు. ఎందరో



నిరుపేదలకు దిక్సుచిగా సేవలను అందించారన్నారు. ఎన్నో నిర్భంధాలకు, ఆటుపోట్లకు ఎదురొడ్డి పోరాడిన వ్యక్తి గద్దరని అని కొనియాడారు. దళితులపై జరుగుతున్న కులనిర్మూలన, హత్యలు, అత్యాచారాలను అరికట్టడంలో అనేక మందికి బాసటగా నిలిచాడన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన గళంతో రాష్ట్ర ప్రజల్లో పోరాట స్ఫూర్తిని రగిలించి తన వంతు కృషిచేశాడన్నారు. తెలంగాణ ప్రభుత్వం గద్దర్ బౌతిక కాయాన్ని ప్రభుత్వ లాంచనాలతో నిర్వహించి ఆయన కుటుంబానికి అన్నివిదాల అండగా ఉంటాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పులి శ్రీను, సిహెచ్ రాధ, సుధ, ఉపేందర్, బాలరాజు, బాబు, సందీప్, బాలకృష్ణ, రమ, రజిత, సంధ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలను పాటించాలి

మహబూబాబాద్, ఆగస్టు06, ప్రభాతవార్త

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. ఆదివారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాలులో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జయశంకర్ 89వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణ ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి అని, తెలంగాణ ఉద్యమ సిద్దాంతకర్త అని కొనియాడారు. జయశంకర్ కలలు గన్న తెలంగాణ మనకు సిద్దించిందని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు తప్పకుండా



పాటాంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటరమణ, తహశీల్దారు అనురాధబాయి, అనురాధ, సుమతి సిబ్బంది పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## తెలంగాణ జాతిరత్నం ఆచార్య జయశంకర్



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు06, ప్రభాతవార్త

గత ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమ చుక్కాని జాతిర్నతం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. ఆదివారం ఆయన జయంతి సందర్భంగా జిల్లాగ్రంథాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నవీన్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా స్వరాష్ట్ర సాధన కోసం నాలుగు తరాల నేతలతో కలసి నడిచి తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటిన మహాజ్ఞాని జయశంకర్ అని కొనియాడారు. ఆంధ్రవలసవాదులు ఎన్ని కుట్రులు, కుతంత్రాలు పన్నినా ఎత్తిన జెండాను ఏ రోజు దించలేదని తెలంగాణ ధ్యాసగా కడదాకా ఉద్యమాన్ని నడిపి స్వరాష్ట్ర సాధనకై తన చివరి శ్వాస వరకు పోరాడి ప్రజల గుండెల్లో చిరస్మరణీయునిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ పాలకమండలి సభ్యులు నిమ్మల శ్రీనివాస్, పెద్ది సైదులు, లైబ్రెరియర్ విజయేందర్, రుద్రారపు వీరేందర్, భూలక్ష్మి, చేయాన్‌విజ్ఞాన్, శ్రీనివాస్, విజయ్, అరుణ, అశ్విని, అనిత, బాలాదేవి, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ మరణం పీడితశ్రామిక వర్గాలకు తీరని లోటు



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు06, ప్రభాతవార్త

ప్రజా యుద్దనౌక గద్దర్ మరణం పీడిత, శ్రామిక వర్గాలకు తీరని లోటని గిరిజన సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. ఆదివారం గద్ధర మృతిపట్ల స్థానిక అంబేద్కర్‌విగ్రహం ఎదుట దళిత, గిరిజన మహిళా సంఘాలతో కలసి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. గద్దర్‌కు గత పది రోజుల క్రితం గుండెపోటు రావడంతో హైద్రాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం అత్యంత బాధాకరం అన్నారు. యావత్ భారతదేశ కళాకారులకు గద్దర్ ఆదర్శప్రాయమన్నారు. ఎంతోమంది కళాకారులను తయారుచేసిన గొప్ప విప్లవ ధృవతార గద్దర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో తన పాటల ద్వారా అనేక గ్రామాలు తిరిగి రాష్ట్ర ఆవిర్భవంలో తనవంతు కృషిచేశారన్నారు. ఆటపాటలతో ప్రజలలో పోరాటస్ఫూర్తిని రగిల్చి రాష్ట్ర సాధన దిశగా నడిచారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ గుగ్గీళ్ళ పీరయ్య, కెవిపిఎస్ దుడ్డెల రాంమూర్తి, న్యాయవాది సంద కృష్ణ, ఎం.డి రజియా, మల్లయ్య, భూక్య శ్రీనివాస్, సునిత, చంద్రకళ, రామరాజు, పద్మ, గుంట రేణుక నివాలులు అర్పించారు.

## గద్దర్ ఆకాల మరణం తీరనిలోటు

కురవి, ఆగస్టు06, ప్రభాతవార్త

ప్రముఖ కవి, ప్రజాగాయకుడు గద్దర్ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని కాంగ్రెస్‌పార్టీ మండల బాధ్యుడు వద్దుల మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. గద్దర్ తన పాటలతో లక్షలాది మంది అభిమానాన్ని సంపాదించుకున్నాడన్నారు. రాష్ట్ర సాధన సమయంలో ప్రజల్లో ఉద్యమస్ఫూర్తిని పెంపొందించాడన్నారు. గద్దర్ ఆత్మకు శాంతి చేకూరాలని మండలకాంగ్రెస్ పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

## వస్రాం తండాలో ఉచిత లేగదూడెల పంపిణీ

నర్సింహులపేట, ఆగష్టు 6, ప్రభాతవార్త



మండలంలోని వస్రాం తండాలో శివపార్వతి గోశాల ఆధ్వర్యంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ ఆగర్వాల్ చేతుల మీదుగా ఆదివారం 10మంది రైతులకు ఉచిత లేగదూడెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాబోవు రాఖీపండుగను పురష్కరించుకుని గోమయంతో తయారు చేసిన రాఖీలను వాడటం, ఈ రాఖీల్లో అనేక పండ్లమొక్కలకు సంబందించిన విత్తనాలను వాడటం జరుగుతుందని, ఈ క్రమంలో రాఖీ కట్టుకున్న తరువాత తొలగించినచో అందులోని పండ్ల విత్తనాలు నేలపై పడి మొక్కలుగా పెరిగి ప్రకృతికి సహకరించడం జరుగుతుందన్నారు. అందువలన ఈ రాఖీ పండుగకు ప్రకృతికి, పర్యావరణానికి ఉపయోగపడే రాఖీలను కట్టుకోవడం మంచిదని సర్పంచ్‌లు, గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సీతారాం, వార్డు సభ్యులు, గోశాల నిర్వాహకులు సుధాకర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## గిరిజన సంస్కృతి కాపాడుకోవాలి

తొర్రూరు, ఆగస్టు 06, ప్రభాతవార్త



గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడం అవసరమని నోద హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఇజ్జగాని రాంబాబు గౌడ్ అన్నారు. తీజ్ పండుగను పురస్కరించుకొని నోద హాస్పిటల్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని దుబ్బ తండాలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంబాబు గౌడ్ మాట్లాడుతూ గిరిజన యువతులు తమకు మంచి వరుడు కావాలని దైవాన్ని కోరుతూ భక్తి శ్రద్ధలతో పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని, పండుగ జరుపుకునే గిరిజన మహిళలకు చీరలు అందించడం ఆనందంగా ఉందన్నారు. గిరిజన పండుగలు, సంస్కృతి, సాంప్రదాయాలకు సమాజంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. గిరిజన పండుగలకు ప్రభుత్వం సెలవు ప్రకటించాలని, తీజ్, సీత్లా పండుగలను రాష్ట్ర పండుగలుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ధరావత్ సునీత జైసింగ్, డాక్టర్ పద్మా రాథోడ్, డాక్టర్ విరించి, డాక్టర్ భగీరథ, డాక్టర్ ధరావత్ సురేందర్, డాక్టర్ మహేష్, బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టాఫీసుల్లో జాతీయ జెండాల అమ్మకం

### -ఇన్స్పెక్టర్ నరేష్ అరికాల

ఓదెల, ప్రభాతవార్త :



ఓదెల మండలం పెద్దపల్లి పోస్టర్ డివిజన్ సూపరింటెం డెంట్ పసునూరి ప్రభాకర్ ఆదేశాల మేరకు అజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా మండలంలోని తపాలాశాఖ ఆధ్వర్యంలో ప్రతి పోస్టాఫీసులో జాతీయ జెండాలను అమ్మనున్నట్లు సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ నరేష్ అరికాల ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ జెండా కావాల్సిన వారు పోస్టాఫీసుకు వెళ్లి లేదా పోస్టు మాస్టర్ లేదా పోస్టు మ్యాన్ కి రూ.25 చెల్లించాల్సి ఉంటుందన్నారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఈపిఓఎస్‌టిఓ ఎఫ్ఎఫ్ ఐసిఈ. జిఓవి.ఐఎన్ వెబ్ సైట్ ద్వారా ఈ నెల 12 వరకు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవచ్చున్నారు. అన్‌లైన్ బుకిర్ చేసుకున్న వారికి పోస్టుమాన్ ద్వారా జెండాను ఇంటికి డెలివరీ చేస్తామని ఆయన తెలిపారు. విద్యాలయంలు లేదా కార్యాలయాలు కూడా ఎక్కువ మొత్తంలో జెండాలు అవసరం ఉన్న కూడా పోస్టు ఆఫీసులో సంప్రదించవచ్చు అని తెలిపారు.

## బాలవికాసం సేవలు అభినందనీయం

### - వైస్ ఎంపిపి

నర్సింహులపేట, ఆగష్టు 6, ప్రభాతవార్త



బాలవికాసం స్వచ్ఛంధసంస్ధ సేవలు అభినందనీయమని స్ధానిక వైస్ ఎంపిపి దేవేందర్ నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో బాలవికాసం స్వచ్ఛంధసంస్ధ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిభిరాన్ని ఏర్పాటు చేసి, 150మందికి బిపి, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దాసరోజు వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి మద్ది వినోద్‌కుమార్, ఉప సర్పంచ్ లక్ష్మినారాయణ, గ్రామశాఖ బిఆర్ఎస్ అధ్యక్షులు డొనికెన రామన్న, ఉమ, ధనమ్మ, బాల వికాస మండల కోఆర్డీనేటర్ కందుకూరి సుఖన్య, గుగ్గిళ్ళ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## చలో కోరుట్ల పద్మశాలి రాజకీయ యుద్ధభేరికి తరలిరండి

ఓదెల, ప్రభాతవార్త :



ఓదెల మండల కేంద్రంలో కోరుట్లలో 13 ఆగస్టు 2023 లో పద్మశాలి రాజకీయ యుద్ధభేది ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్న సందర్భంగా వాల్ పోస్టర్ ఆవిష్కరణకు పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి ముఖ్య అతిథిగా వచ్చి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో పద్మశాలి నేతలు రాజకీయంగా అన్ని రంగాలలో ఎదగాలని ఐఏఎస్ అధికారి నరహరి ప్రోతు బలంతో కోరుట్లలో రాజకీయాలకు అతీతంగా ఆగస్టు 13న పద్మశాలి రాజకీయ యుద్ధభేరి ఆత్మగౌరవ సభ ఏర్పాటు చేయనైనది ఈ యుద్ధభేరి సభకు పద్మశాలి నేతలు కుటుంబాలతో సహా వచ్చి ఈ సభలు విజయవంతం చేయవలసిందిగా వారన్నారు. పద్మశాలి కుల బాంధవులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని అధిక జనాభా కలిగిన మనం రాష్ట్రంవ్యాప్తంగా విస్తరిస్తున్న పద్మశాలీలను సంఘటితం చేసేందుకు అనువైన పట్టణంగా ఈ సభను ఏర్పాటు చేయడమైంది. వచ్చే శాసనసభ ఎన్నికలలో పదిమంది ఎమ్మెల్యేలుగా అలాగే పార్లమెంటులో ముగ్గురు ఉండి తీరాలని అదేవిధంగా రాజకీయ రంగంగా మన పద్మశాలీలం ఎదగాలని రాష్ట్రంలో పద్మశాలిలకు జరుగుతున్న సామాజిక ఆర్థిక రాజకీయ అంటరానితనాన్ని రూపుమాపేందుకు పౌరుషం కలిగిన ప్రతి ఒక పద్మశాలి బిడ్డ నడుం బిగించి కథను తొక్కాలని మనమంతా సంగటితం కావాలని వారన్నారు. అందుకోసం కొరటలో జరిగే యుద్ధభేరి సభకు కుటుంబ సమేతంగా వచ్చి సభను విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి, ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్, ముఖ్య సలహాదారులు చీకట్ల ముండయ్య, కార్యదర్శి ఆడపు చంద్రమౌళి, మండల అధ్యక్షుడు పర్శ రమేష్, ప్రధాన కార్యదర్శి తాటికొండ రామచంద్రం, క్యాతం శ్రీనివాస్, బూర రవి, గుండ్లపల్లి శ్రీను, కేతం మల్లేశం, తదితర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ 89 వ జయంతి వేడుకలు

ఓదెల, ప్రభాతవార్త :

ఓదెల మండలం కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్య ంలో తెలంగాణ జాతిపిత ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 89 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేసినారు. అనంతరం వారు మాట్లాడుతూ సబ్బండ వర్ణాలను ఒక తాటిపై తీసుకొచ్చి, తెలంగాణ రాష్ట్ర సాధనకై మలి దశ ఉద్యమం ఏ విధంగా చేయాలో మన నీళ్లు నిధులు నియమకాలు ఉద్యోగాలు ఏలా రా బట్టుకోవాలో అనే విషయంపై మలి దశ ఉద్యమంలో గ్రామ అధ్యక్షులు పోలోజు రమేష్, ఉపాధ్యఇక్షులు నూతి ప్రతాప్, కోశాధికారి నాగుల మల్యాల ప్రశాంత్, మండల అధ్యక్షులు నాగవేల్లి ఈశ్వర్, జిల్లా నాయకులు నాగవల్లి శ్రీమన్నారాయణ, చారి, నూతిశంకర్, బ్రహ్మాండ్లపల్లి రవీంద్రచారి, భీమయ్య, రాజయ్య, రమేష్, దేవరకొండ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుక

నర్సింహులపేట, ఆగష్టు 6, ప్రభాతవార్త



అచార్య ప్రొఫేసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఆదివారం మండల కేంద్రంలో బిఅర్ఎస్ మాజీ మండల యూత్ అధ్యక్షులు బండి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, శ్రీనివాస్, సోమయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్ల పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస ్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్స్ ంపిపణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ నిర్వాహకులు మాటా ్లడుతూ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల విశిష్టత తెలుపుతూ, చంటి పిల్లలకు మొదటి 6నెలలు తల్లిపాలు అమృతంతో సమానమని, ఆకుకూరలు, గుడ్లు, పాలు వంటి బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యమ్రంలో అధ్యక్ష, కార్యదర్శులు వనపర్తి చంద్రమోహన్, వనపర్తి రమయ్య, కార్యదర్శులు కుందారపు మహేందర్, కుందారపు ప్రేమలత, క్లబ్ నాయకులు గంగాధర్, వైద్యులు సునీతారాణి, సిబ ్బంది పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని పోతారం గ్రామానికి చెందిన ముస్కెం సత్యనారాయణ గత కొని ్న రోజుల క్రితం అనారోగ్య సమస్యలతో మృతి చెందాడు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో భార్య నిర్మలపై కుటుంబ బారం పడింది. విషయం తెలిసిన జగిత్యాల జిల్లా సహాయక బృందం ఆధ్వర్యంలో 25కిలోల బియ్యం రూ. వెయ్యి, 15రకాల నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు తాలుక మల్లేష్, కల్లూరి మల్లేష్, గూడూరు రాకేష్, అశోక్, శంకర్, దేవయ్య, రాజంలు పాల్గొన్నారు

## జయశంకర్ జయంతి వేడుకలు

కథలాపూర్, ప్రభాతవార్త

తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమ స్ఫూర్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను మండలంలోని సిరికొండ నవతరం యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు గాంధారి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జయశంకర్ నిరంతర కృషి ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్ర ఎప్పటికీ మరువలదేన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసోజి ప్రశాంత్, నరేష్, రాజశేఖర్, గణేష్, శివరాజ్, దేవేందర్‌గౌడ్, శంకర్, నర్సయ్య, భాను, ధనుష్, అభిషేక్, మహేష్, హర్ష, శశి, రఘు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీ నిధులతో సిసి రోడ్ల నిర్మాణాలు

గూడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త

జెడ్పీటిసి సెక్టార్ స్టేట్ మ్యాచింగ్ గ్రాంటుతో మండలంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మిస్తున్నట్లు గూడూరు జెడ్పీటిసి సభ్యురాలు గుగులోతు సుచిత్రబాలునాయక్ అన్నారు. మండలంలోని సీతానాగారం గ్రామంలో జెడ్పీ నిధులతో చేపట్టిన సిసిరోడ్డు పనులను ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాజాగా రూ.18 లక్షలతో వివిధ గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. రా ష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నదన్నారు. అనంతరం జెడ్పీటిసి సుచిత్ర సీతానాగారం గ్రామంలోని గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి అక్కడి విషయాలను తెలుసుకున్నారు. వంటగదిని సందర్శించి విద్యార్థులకు వండి వడ్డిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించి ప్రభుత్వ మెనూ చార్టు ప్రకారం ప్రతినిత్యం విద్యార్థులకు ఆహారపదార్థాలు అందజేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా హాస్టల్ లోపట, బయట పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఐటిడిఎ ద్వారా సరఫరా చేసిన సోప్స్, పేస్టు, హేరాయిల్, షాంపూలను పంపిణీ చేసారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు జెడ్పీటీసికి ఫ్రెండ్షిప్ బాండ్స్ కట్టారు. అనంతరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను జెడ్పీటిసి పరామర్శించారు. అదేవిధంగా కొన్ని రోజులుగా



అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ సోషల్‌మీడియా విలేజ్ కన్వీనర్ మైదం రాజు ఇంటికి వెళ్లి జెడ్పీటీసి సుచిత్ర అతనిని పరామర్శించారు. ఈ కార్య క్రమాల్లో సర్పంచ్ డిఎస్ పూజారమేష్ నాయక్, ఎంపిటిసి దేశిడి రమమన్మోహన్‌రెడ్డి, కట్ల విష్ణు, ఆకుల రమేష్, భూక్య మంగీలాల్, ఉపసర్పంచ్ వెంకన్న, వార్డు సభ్యులు కిరణ్, మమత పాల్గొన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు



చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకులంలో ఆదివారం జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్నేహ బంధానికి కుల, మత, ప్రాంతీయ బేదాలు ఉండవన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకున్నప్పుడే స్నేహానికి అర్థం ఉంటుందన్నారు. అలాగే మండలంలోని యువతీ యువకులు, విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా కలుసుకొని స్నేహితుల దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.

## లింగాపురంలో ఉచిత వైద్య శిబిరం

చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త

మండలంలోని లింగాపురం గ్రామంలో సిఎస్‌సి హెల్త్ కేఆర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారిణి డాక్టర్ మానస ఆధ్వర్యంలో రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. గ్రామస్తులు వివిధ రకాల జబ్బులకు ఉచితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తప్పెట రమేషన మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణమాన్నరు. ప్రస్తుతం సీజనల్ వ్యాదులు విజృంభిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాన్నరు. జబ్బులను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స పొందాలన్నారు. ఇలాంటి అవకాశాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎం దయాకర్, డీసీ సందీప్, సీసీ రమేష్; ల్యాబ్ టెక్నిషియన్ ప్రభాకర్, ప్రశాంత్, మధు, సౌజన్య, స్పందన, తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారంకు సమరశీల పోరాటాలు

**లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి**

**ఎన్నికల హామీలను అమలు చేయాలి**

**ఏఐటియుసి జనరల్ సెక్రటరీ సీతారామయ్య**

కోల్‌బెల్ట్, ఆగస్టు06, ప్రభతాతవార్త

పెండింగ్‌లో ఉన్న సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి, వేజ్‌బోర్డు మెంబర్ వాసిరెడ్డి సీతారామయ్య పిలుపు ఇచ్చారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌజ్‌లో ఏఐటియుసి 9వ బ్రాంచి మహాసభలు డిప్యూటీ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కొమురయ్య భవన్ నుండి బయలుదేరి ఇల్లందు క్లబ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆ సందర్భంగా అరుణపతాకంను ఎగురవేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సీతారామయ్య మాట్లాడుతూ దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలకు పెను ప్రమాదం పొంచి ఉందని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా పెట్టుబడిదారులైన అదాని, అంబాని వంటి వారికి అమ్ముకుంటున్నారని ఆరోపించారు. దేశంలో ఎన్నో సంవత్సరాలుగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. లాభాల్లో ఉన్న ఎల్ఐసీ, సింగరేణి, ఎయిర్‌లైన్స్, ఓడరేవులు, విశాఖ ఉక్కు, తదితర పరిశ్రమలను నిర్వీర్యం చేసేందుకు పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం సింగరేణిలో కాంట్రాక్టీకరణ అసలే ఉండదని మాయ మాటలు చెప్పిన అనంతరం సీఎం కేసిఆర్ కాంట్రాక్ట్ విధానంను వేగవంతం చేస్తున్నారని అన్నారు. సింగరేణిలో బొగ్గు తీసే పని సింగరేణి మాత్రమే చేపట్టాలని, ప్రవేట్ కార్మికులతో పనులను చేపట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సీఎం కేసిఆర్ తమ స్వలాభం కోసం సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలను జరపటం లేదని, టీబీజీకేఎస్ కాలపరిమితి ముగిసిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో దాట వేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా జనరల్ ఎన్నికల్లో ఓటమి భయంతో ఎన్నికలు సింగరేణిలో జరపటం లేదని అన్నారు. సింగరేణి కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో సీఎం కేసిఆర్ పూర్తిగా విఫలం అయ్యారని, సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిపోతున్నదని ఆరోపించారు. సింగరేణి కార్మికులకు లాభాల బోనస్ 35 వాటా చెల్లించాలని, దీపావళి బోనస్ , 11వ వేజ్‌బోర్డు ఏరియర్స్ సకాలంలో చెల్లించాలని, సింగరేణిలో మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని సీతారామయ్య డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఏఐటియుసి ఆడిషనలన సెక్రటరీలు మిర్యాల రంగయ్య, డిప్యూటి ప్రధాన కార్యదర్శులు బాజీసైదా, కొరిమి రాజ్‌కుమార్, వీరభద్రయ్య, భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్, నాయకులు క్యాతరాజు సతీష్, సోతుకు ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలకు చల్లా సోదరుల పరామర్శ



గూడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త

మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను చల్లా సోదరులు ఆదివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన హెచ్చు వెంకటయ్య, ఇళ్ల కనకమ్మలు ఇటీవల మృతి చెందగా ఆదివారం వారి గృహాలకు వెళ్లిన పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల లింగారెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త చల్ల శ్రీనివాస్‌రెడ్డిలు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రెండు కుటుంబాల వారికి ఆర్థికసాయమందించారు. కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ అన్న వెంకన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

గూడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త

ప్రజాయుద్ధ నౌక గద్దర్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ అన్నారు. గద్దర్ మృతి పట్ల ఆయన సంతాపం వ్యక్తం చేస్తూ విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎంతోమంది విప్లవకారులను తయారు చేసి బడుగు బాస్వరం పాటల పొలికేక గద్దర్ మరణం బాధాకరమన్నారు. తెలంగాణ ఉద్యమానికి తన పాటలతో బాటలు వేసి ప్రజలు ఉద్యమబాటలో నడిపిన మహనీయుడు గద్దర్ రాష్ట్ర ప్రజలకు చిరస్మరణీయుడన్నారు.

## గంగారంలో జయశంకర్ జయంతి

గంగారం, ఆగస్టు 6, ప్రభాతవార్త

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జన్మదిన వేడుకలను ఆదివారం గంగారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య మాటా ్లడుతూ జయశంకర్‌సార్ ప్రజల గుండెల్లో ఎప్పటికి నిలిచి ఉంటారన్నారు. తెలంగాణ ఉద్యమం కొరకు తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడన్నారు. ఆయన కలగన్న బంగారు తెలంగాణరాష్ట్ర సాధనకు సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు.

## గ్రామ పంచాయితి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ప్రభాతవార్త, ఆగస్టు 06, బచ్చన్నపేట:



గ్రామ పంచాయితి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆలింపూర్ ఎంపీటీసీ, మండల పరిషత్ ప్రతిపక్ష నేత మహ్మద్ మసూద్ అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద పంచాయితి కార్మికులు చేస్తున్న సమ్మె 32వ రోజులకు చేరుకోగా మసూద్, బచ్చన్నపేట ఎంపీటీసీలు నల్లగోని పుష్ప బాలకిషన్‌గౌడ్, అల్వాల రాధా ఎల్లయ్యలు పంచాయితి కార్మికులకు మద్దతు తెలిపి మాట్లాడుతూ గ్రామ పంచాయితి సిబ్బందిని పర్మనెంట్ చేయాలని మండల సర్వసభ్య సమావేశంలో తీర్మాణం చేయడం జరిగిందన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లగొండ బాలకిషన్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నింగికెగిసిన విప్లవ శిఖరం



ప్రభాతవార్త- హన్మకొండ:
గోచి కట్టి గొంగడి భుజాన వేసి కాళ్లకు గజ్జకటి ఎర్రజెండా కర్ర చేతబూని ప్రజా విప్లవోద్యమాలకు తన కవిత్వంతో తన గళంతో ఆటా పాటలతో ప్రజల్లో చేతన్యం నింపిన ప్రజా గాయకుడు ప్రజా యుద్ధ నౌక గద్దర్(74) ఆదివారం అనారోగ్యంతో అపోలో ఆసుపత్రిలో కన్నుమూశారు. కాగా ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో గద్దర్ మరణ వార్తతో ఉమ్మడి జిల్లాలో విషాదచాయలు అలుముకున్నాయి. బడుగు, బలహీణ అనగారిన వర్గాల కోసం భూస్వామ్య పెత్తందారి ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలపై తన గలంలో వందలాది పాటలు రాసి తెలంగాణ విప్లవంలో జరిగిన అనేక ఉద్యమాలకు ఊపిరి ఉదిన గద్దర్ ఇక లేరన్న వార్త తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా చారిత్రాత్మక నేపత్యం కలిగిన ఓరుగల్లు ప్రజల్లో విషాదయం రేపుతుంది. నాటి రజకార్లకు వ్యతిరేకంగా బండెనుక బండి కట్టి పదహారు బండ్లు కట్టి ఏబండ్లె పోతావ్ కొడుక నైజాం సర్కారోడా అని, అమ్మా తెలంగాణ ఆకలి కేకల గాణమా, పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న పాదమా పోరు తెలంగాణమా తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమాలకు రాసిన పాటలు, తెలంగాణ రాష్ట్ర దిక్సూచి అయినాయి ఓరుగల్లు విప్లవోద్యమాలను ప్రజాగాయకుడు గద్దర్ ఒక దిక్సూచి చూపారని ఓరుగల్లులోని ప్రజా సంఘాల నేతలు, కవులు, కళాకారులు గద్దర్‌తో ఉన్న చెలిమిని నెమరు వేసుకుంటున్నారు. పోరుగల్లు అయిన ఓరుగల్లులో రైతు కూలీ మహాసభలను మొదలుకొని అనేక తెలంగాణ బహిరంగ సభల్లో ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరిగిన గద్దర్ ఆడిన ఆటలు పాటలు ఓరుగల్లు ప్రజల్లో ఉత్తేజాన్ని నింపాయి. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటి విద్యార్థుల ఉద్యమాలకు గద్దర్ రాసిన కవితలు, మాటలు వెన్నుదన్నుగా నిలిచాయి. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ ప్రముఖ భూమికను పోషించడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వామ్యులైన విషయం విధీతమే కాగా గద్దర్ జీవితమంతా ప్రజా పోరాటాలకే అంఖితం చేశారనడంలో అతిశయోక్తి లేదు. కాగా గద్దర్ మరణం పట్ల ఓరుగల్లులోని పలు పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు, కవులు, కళాకారులు సంతాపం వ్యక్తం చేశారు.

### సిపిఎం ఆద్వర్యంలో....

గద్దర్ మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తకన్కళ్లపెల్లి శ్రీనివాసరావు అన్నారు.

## ఆగిన ప్రజా యుద్ధ నౌక ఊపిరి

## గద్దర్ హటాత్మరణంతో గొల్లుమన్న ఓరుగల్లు

## ఓరుగల్లు ఉమ్మడి జిల్లాల్లో విషాద ఛాయలు

## ఓరుగల్లు విప్లవోద్యమంలో గద్దర్‌ది చరగని ముద్ర

ప్రజాస్వామ్య తెలంగాణ బావుకువుడు, ప్రజా యుద్ధనౌగ గద్దర్ ఆకస్మిక మరణం అత్యంత బాదాకరమని , గద్దర్ వాపక్ష ఉద్యమానికి తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర వర్గ సబ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సబ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, ఒక ప్రకనటలో పేర్కొన్నారు. తెలుగు సమాజం మీద భారత సాయుద విప్లవ పోరాట చరిత్ర మీద ప్రభావం అపరాం, అనితర సాధ్యమని, తెలంగాణ రాష్ట్రఉద్యమంలో గద్దర్ అవిస్మరణీయమ పాత్ర పోషించారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ డీఆర్‌డీఏ శ్రీనివాస్ కుమార్, జీఎం ఇండ్రస్టీస్ హరిప్రసాద్, టూరిజం అధికారి శివాజి తదితరులు పాల్గొన్నారు.

### నివాళ్లర్పించిన మంత్రి ఎర్రబెల్లి....

ప్రముఖ ప్రజా గాయకుడు ప్రజా యుద్ధ నౌక గద్దర్ మరణం చాలా బాదాకరం. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.

# అధికారుల పనితీరుపై సభ్యుల అసహనం



ప్రభాతవార్త, బచ్చన్నపేట:
మండల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టడంలో అధికారులు పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నారని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి అద్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో పంచాయితి సిబ్బంది సభ వద్దకు వచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాన్ని సభకు అందించగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమస్యలను పరిష్కరించాలని తీర్మాణం చేసి ఉన్నతాధికారులకు పంపించాలని కోరారు. అనంతరం సర్పంచ్‌లు మాసపేట రవీందర్ రెడ్డి, కుందెన మల్లేశంలు మాట్లాడుతూ క్రీడా ప్రాంగణాలు, ఇంకుడు గుంతలకు సంబంధించిన బిల్లులు ఇప్పటి వరకు రాలేదని ప్రశ్నించారు. మండలంలోని డీలర్ లేని గ్రామాలలో కొత్త రేషన్ డీలర్లను నియమించాలని ప్రజా ప్రతినిధులు కోరారు.

ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దూడల కనకయ్య మాట్లాడుతూ ఇటుకాల పల్లి, రామచంద్రాపూర్ గ్రామాల విద్యుత్ లైన్‌మెన్ ప్రజా ప్రతినిధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నాడని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతోపాటు అతనిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపీటీసీ మసూద్ మాట్లాడుతూ వడగళ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. సర్పంచ్ బాల్రెడ్డి మాట్లాడుతూ ఐదు రోజుల నుంచి అలింపూర్ గ్రామంలో మిషన్ భగీరథ నీరు రావడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘురామకృష్ణ, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు రోటరీ క్లబ్ చేయూత మరువలేనిది

## గంపోనిపల్లె గిరిజనులకు నిత్యావసర సరుకులు

## ప్రభుత్వం వరద బాధితులకు అండగా ఉంటుంది

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్

ములుగు, ఆగస్టు 6, ప్రభాతవార్త :
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వరద బాధితులకు రోటరీ క్లబ్ కంటోన్మెంట్ సికింద్రాబాద్ వారు నిత్యావసర సరుకులు అందజేయడం మరువలేని సహాయమని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్ రెడ్డి ఆదేశం మేరకు రోటరీ క్లబ్ వారు స్పందించి ఈ నెల 5న బూర్గుపేటలో 125 కుటుంబాల వరద బాధితులకు, 6న నల్లగుంట గ్రామంలోని గంపోనిపల్లె గ్రామానికి చెందిన 25 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సరుకులను రోటరీ క్లబ్ వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అందజే యడం సంతోషంగా ఉందని అన్నారు. వరద బాధితులకు సిఎం కేసిఆర్ పరిహారం అందించి ఆదుకుంటారని, ఎవరు కూడా అధైర్యపడవద్దని, ఆందోళన చెందవద్దని ఆయన పేర్కొన్నారు. అతి భారీ వర్షాల కారణంగా ఇలాంటి పరిస్థితి వచ్చిందని, వరద నీటికి పొలాలు కొట్టుకుపోయి, రైతులు ఆర్థికంగా నష్టపోవడమే గాక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బాధితులకు ఇళ్లు కట్టించడానికి భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సరుకులను రోటరీ క్లబ్ అధ్యక్షులు ఆర్‌టిఎన్ రామశేషగిరిరావు, సెక్రటరీ ఆర్టీఎన్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్‌టిఎన్ రాజా శ్రీరాం చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు. ఇలాంటి విపత్కర పరస్థితిలో రోటరీ క్లబ్ వారు ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకోవడం అభినందనీయమని, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు గోవింద్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మందల శ్రీధర్ రెడ్డి, బుల్లెట్ ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



# మోరంచపల్లి గ్రామంలో వరదముంపు బాధితుల రాస్తారోకో

## మద్దతు తెలిపిన గండ్ర సత్యనారాయణ రావు

## ఐదు కిలోమీటార్ల మేర ట్రాఫిక్ జామ్



భూపాలపల్లి రూరల్, ఆగష్టు 6, ప్రభాతవార్త
మండలంలోని మోరంచపల్లితో పాటు వరద ముంపుతో సర్వం కోల్పోయిన చిట్యాల, టేకుమట్ల మండలాల్లోని గ్రామాలు వెంకటేశ్వర్లపల్లి, పెద్దంపల్లి, కురుమపల్లి, వెంచరామి, అంకుషాపూర్, చైన్‌పాక, రామకృష్ణాపూర్(వీ) తదితర గ్రామాల ప్రజలకు తక్షణ సాయం కింద రూ.1లక్ష ఇవ్వాలని, మోరంచపల్లిలో చాలా గేదేలు, ఎడ్లు మృత్యువాత పడ్డాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే సిఎంపై ఒత్తిడి చేసి అసెంబ్లీలో ప్రకటన వచ్చే విధంగా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వరదల కారణంగా మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# జలం తగ్గినా తగ్గని జనం



గూడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త
జలం ఉరవడి తగ్గినా ఆ జలపాతం వద్దకు వెళ్లే సందర్శకుల తాకిడి మాత్రం తగ్గట్లేదు. ఇటీవల కొన్ని రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టడంతో జలపాతం ఉధృతి కూడా తగ్గింది. అయినా ఆదివారం ప్రకృతి ప్రియులైన సందర్శకులు జలపాతాన్ని సందర్శించి సరదాగా గడిపి వెళ్లారు. ఇది గూడూరు మండలంలోని సీతాగానాగారం శివారు కొమ్ములవంచ అటవీ ప్రాంతంలో ఉన్న భీమునిపాదం జలపాతం వద్ద ఉన్న పరిస్థితి. వారం రోజుల క్రితం ఎడతెరిపిలేని భారీ వర్షాల నేపథ్యంలో జలపాతం ఉధృతంగా జాలువారింది. ఆ తర్వాత వర్షాలు కురియడం తగ్గిపోవడంతో జలపాతం ఉధృతి కూడా క్రమంగా తగ్గిపోయింది. జలపాతం ఉధృతి నేపథ్యంలో కొన్ని రోజులు ఆ ప్రాంత సందర్శనను అధికారులు నిషేధించారు.

ఆ తర్వాత మళ్లీ అనుమతించడంతో సందర్శకుల తాకిడి యదావిధిగా కొనసాగుతున్నది. అయితే ఇప్పుడు ప్రవాహ ఉధృతి తగ్గినప్పటికీ జలపాతం అందాలను వీక్షించేందుకు వచ్చే వారి సంఖ్య తగ్గడం లేదు. ఈ క్రమంలో ఆదివారం సెలవు దినాన్ని ప్రకృతి ప్రియులు భీమునిపాదం జలపాతం వద్ద ఈ విధంగా గడిపారు. దీంతో అక్కడ ఆ రోజంతా సందడి చోటు చేసుకుంది.

# ప్రో. జయశంకర్ జీవితం తెలంగాణకు అంకితం

ఇనుగుర్తి, ఆగష్టు 6, ప్రభాతవార్త
అచార్య ప్రో. కొత్తపెల్లి జయశంకర్ జీవితం తెలంగాణకు అంకితమని స్థానిక సర్పంచ్ దార్ల రాంమూర్తి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని భస్టాండ్ ఆవరణలో జయశంకర్ 89వ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళుర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల యూత్ నాయకులు కూటికంటి మధు,ఎంపిటీసి పింగిలి రజిత శ్రీనివాస్, సర్పంచ్‌లు లాలు తండ సర్పంచ్ రామన్న, ఎంపిటీసిలు మంజుల మంగ్యానాయక్, ధారవత్ చందు, యువజన నాయకులు దార్ల బాస్కర్, వార్డు సభ్యులు గుజ్జునూరి వెంకన్న, పప్పుల యాకన్న, మల్లెపాక రమేష్, బారస నాయకులు కర్ర నరసింహారెడ్డి, గుండ్ర శ్రీనువాస్, వేముల శ్రీనివాస్, నాగేల్లి కిరణ్, ప్రభాకర్, పవన్, నాగరాజు, రజినికాంత్, రాజేష్, మనోజ్, శ్రీకాంత్, శ్రీశైలం, కళ్యాణ్, కృష్ణ, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.